



# న్యూస్-9 ®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 88 | వెల : 4 | గురువారం 13 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం

## అభివృద్ధి, ప్రగతివైపు

# తెలంగాణ అడుగులు



/హైదరాబాద్,మార్చి12: అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని,

వివరాలు 2లో

## ప్రభుత్వ విద్యారంగం

# తీరు అధ్వాన్నం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్




/హైదరాబాద్,మార్చి12: తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూని యర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవం త్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టింద న్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యో గుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామ కాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొ చ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు

వివరాలు 2లో

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా

# గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్ధాలు చెప్పించాలి
- పటుల ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు



/హైదరాబాద్,మార్చి12: గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎలాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునే విధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు

వివరాలు 2లో



## గవర్నర్ ప్రసంగంలో

# పస లేదు

**- బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

/హైదరాబాద్,మార్చి12:గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు

వివరాలు 2లో

# తెలంగాణలో మండే కాలం

- ఎండల తీవ్రత పెరుగుతోంది
- వాతావరణశాఖ హెచ్చరిక



/హైదరాబాద్,మార్చి12: మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించను న్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోద వుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతు న్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో

వివరాలు 2లో

# డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి



/హైదరాబాద్,మార్చి12: నియోజకవర్గాల పునర్వి భజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినె ట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభ జనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం' అని లేఖలో పేర్కొన్నారు.



వివరాలు 2లో

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



/హైదరాబాద్,మార్చి12: ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేసున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

## తెలంగాణలో మండే కాలం

(మొదటి పేజీ తరువాయి)

బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

## 27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- 19న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- బిఎసి సమావేశంలో నిర్ణయం

/హైదరాబాద్,మార్చి12: 19న తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. 14న హోలీ సందర్భంగా అసెం బ్లీకి సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకు న్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ ఉండనుంది.

## శ్రీచైతన్యలో మూడోరోజూ దాడులు

/హైదరాబాద్,మార్చి12: శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం. అధిక మొత్తంలో ఆదాయపు పన్ను ఎగవేశారని, ఆ నిధులను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని అనుమానంతో అధికారులు జాగ్రత్తగా అన్ని లావాదేవీలను పరిశీలిస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

- ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు

/హైదరాబాద్,మార్చి12: సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్

## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాల యంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నా మన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుం దన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్టెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్టానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాం గం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతు న్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందే మోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

/హైదరాబాద్,మార్చి12: అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే



జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు

# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువులో రాణించాలి**

**విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్**

వేములవాడ ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.ఎస్.కె. మొబైల్ హెల్త్ బృందాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, జిల్లాలో మొత్తం 2,010 మంది విద్యార్థులు దృష్టి లోపంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. ఇందులో ఈరోజు జిల్లా వ్యాప్తంగా 338 కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని సరోజిని కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కలెక్టర్ కంటి అద్దాలను అందజేశారు. తదనంతరం విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన



చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

# పల్నాడు జిల్లాకు ప్రత్యేక అధికారి

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలు బాధ్య తలను సీనియర్ ఐఎఎస్ అధికారులకు అప్పగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం సీనియర్ ఐఎఎస్ అధికారులు కె.కన్నబాబు గుంటూరుకు, వాకాటి కరుణ పల్నాడుకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాల్ని సమర్ధంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది: మంత్రి అనగాని



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో ప్రశ్నలు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రశ్నలు అడిగిన కొణతాల, కాలవ శ్రీనివాసులుకు సమాధానం ఇచ్చిన మంత్రి అణగాని. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మంత్రి అనగాని .రేషన్ కార్డు ఉన్న చోటే స్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.ఇళ్ల స్థలాల కేటాయింపుపై క్యాబినెట్ సబకమిటీఅధ్యయనంచేస్తోంది మంత్రిఅనగాని.

# డీలిమిటేషన్ పూర్తి అయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు: సిఎం చంద్రబాబు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-తెదేపా ప్రభుత్వ హయాంలోనే తొలిసారి మహిళలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 33% రిజర్వేషన్లు కల్పించామని సిఎం చంద్రబాబు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాం.ఆడబిడ్డ పుడితే 5 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేశాం.మహిళలకు డ్వాక్రా రుణాలు ఇచ్చే పథకం తీసుకొచ్చాం.ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం.నియోజకవర్గాలు పునర్విభజనలో రాబోవు రోజుల్లో సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు అన్ని సిఎం చంద్రబాబు అన్నారు.



# విలువలు విశ్వసనీయతే పార్టీ అజెండా: వైసిపి మాజీ ఎమ్మెల్యేలు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-నరసరావుపేట జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావదినోత్సవం వేడుకల్లో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకూ తమ భుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కడితో మొదలై, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ప్రజల ఆశీస్సులతో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంది, ప్రజల కోసం పనిచేస్తూనే ఉంది. అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం,




అభివృద్ధిని అందించిందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించడం, దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్గా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగింది అన్నారు. విలువలకు విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిన పార్టీ పట్ల నమ్మకంతో విశ్వాసంతో నడుస్తున్న పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామం సమీపంలో కాలువలో ఈతకు దిగి ప్రమాదవశాత్తు ఇద్దరు విద్యార్థులు మరణించారు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-ఈరోజు సాయంత్రం సుమారు 5:30 నిమిషాల సమయంలో ఈతకు దిగి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు.మరణించిన విద్యార్థులు ఒకరు ఒంగోలు గ్రామానికి చెందిన తేజ్ కుమార్(22) ఏ ఎం రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లో డిప్లొమా మూడవ సంవత్సరం చదువుతున్నాడు. మరో విద్యార్థి కుర్చేడు గ్రామానికి చెందిన గోపి(22) ఎన్ ఈ సి కాలేజ్ లో బిటెక్ సి ఎస్ ఈ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.వీరిద్దరూ నరసరావుపేట లోని కోటప్పకొండ రోడ్డులో ఉన్న మహేశ్వరి పిజి హాస్టల్ నందు స్నేహితులు ఈరోజు సాయంత్రం సమయంలో ఈతకు దిగి ప్రాణాలు కోల్పోయారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న నరసరావుపేట రూరల్ పోలీసులు.

# త్రాగునీటి పథకాన్ని బ్రష్టు పట్టించిన వైకాపా ప్రభుత్వం.

**- అమృత్ పథకాన్ని, వెంటనే పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు ఇవ్వాలి -**

**- టిట్కో ఇళ్లను పూర్తి చేయాలి :ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు సహకారంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అమృత్ పథకం ద్వారా 8,517 కోట్లు నిధులు తీసుకువస్తే జగన్ రెడ్డి పాలనలో పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకుండా వైసిపి ప్రభుత్వం బ్రష్టు పట్టించిందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా పక్కదోవ పట్టించి పథకం లక్ష్యానికి వైకాపా ప్రభుత్వం నీరు కార్చిందన్నారు. గడువులోగా అమృత్ పథకం పనులను పూర్తి చేసి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలని రాష్ట్ర మున్సిపల్



వైసిపి ప్రభుత్వం బ్రష్టు పట్టించిందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. శాఖ మంత్రి నారాయణను కోరారు. అలాగే టిడిపి హయాంలో 90% పూర్తిచేసిన టిట్కో ఇళ్ళను వైకాపా ప్రభుత్వం 10 శాతం పూర్తి చేయకుండా అర్హులైన పేదలకు అన్యాయం చేసిందని, వెంటనే టిట్కో ఇల్లు పూర్తి చేయించి లబ్ధిదారులకు ఇప్పించాలని మంత్రిని చీఫ్ విప్ జీవి గారు కోరారు..

# జల్ జీవన్ మిషన్ ద్వారా మాచర్లకు భారీ నిధుల కేటాయింపు 600 కోట్లు మంజూరు



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-2024 సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలకు ఇంటింటికీ రక్షిత తాగునీరు అందిస్తాం అని హామీ ఇచ్చాను. నేడు ఎమ్మెల్యేగా గెలిచిన 8 నెలల్లోనే ప్రతి గ్రామానికి, తండాలకు ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించే దిశగా అడుగులు పడుతున్నాయి.పల్నాడు జిల్లాకు జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరైన మొత్తం నిధులు రూ.1200 కోట్లు..! కాగా మాచర్ల నియోజకవర్గానికే దాదాపు 50 శాతం నిధులు, అనగా రూ. 600 కోట్లు, అది మొదటి ఫేజ్ కింద కేటాయింపులు..! పల్నాటి ప్రజల ఇబ్బందులు గుర్తించి తాగునీరుకు భారీ నిధులు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,చంద్రబాబు, శ్రీకృష్ణదేవరాయలు, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.


# రోడ్డు పక్కనే స్వచ్ఛ సంకల్పం

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-ప్రభుత్వం గ్రామాలలోని వ్యర్థాలను తొలగించి సంపద కేంద్రాలకు తరలించి సంపదను తయారు చేయాలని ఆదేశిస్తే, గ్రామాలలోని వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడే ఉన్నాయి. మండలంలోని గాదెవారిపల్లె గ్రామంలో స్వచ్ఛ సంకల్పం వాహనం గత పది రోజుల నుంచి రోడ్డు పక్కనే ఉండటం పలువురిని ఆశ్చర్యపరిచింది. గ్రామంలో ఎలాంటి వ్యర్థాలు సంపద కేంద్రాలకు పంపిన దాఖలాలు కనబడటం లేదు. వాహనం మాత్రం నన్ను రోడ్డు పక్కన నుండి తీసుకు వెళ్ళమంటూ ప్రాధేయ పడుతుంది. మండలంలోని గాదెవారిపల్లె రోజుల నుంచి రోడ్డు పక్కనే ఉండటం పలువురిని ఆశ్చర్యపరిచింది. గ్రామపంచాయతీ అధికారులు



పట్టించుకోవడం లేదు. స్వచ్ఛ సంకల్పం నన్ను రోడ్డు పక్కనే వదిలేస్తారా అంటుంది.

# పి4 సర్వే పై కసరత్తు.



**ఐదుగురు సచివాలయం సిబ్బందికి మెమోలు జారీ**

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థికంగా ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్)పి4 సర్వే పై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బందితో సర్వే చేస్తున్నారు.మండలంలో 15,841 కుటుంబాలు ఉండగా ఇప్పటికీ 10,261 పూర్తి చేసినట్టు ఎంపీడీవో గంటా శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. 60 శాతం పి4సర్వే పూర్తి చేయగా 5580 కుటుంబాలకు సర్వే చేయాల్సి ఉంది.పి4 సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐదుగురు సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు .పి4సర్వే పూర్తి అయితే దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి చేసి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తూ, ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు, పి4 సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

# ఆంజనేయస్వామి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-పల్నాడు జిల్లా కోసూరులో బుధవారం శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా భక్తులకు క్రోసూరు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ దనూష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సాంబశివరావు, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ప్రేమ, రాజు, ప్రహ్లాద్, ఆరోగ్య ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇస్లాం పుట్టక ముందే సంభాల్ ఉంది

**లక్నో:** ఇస్లాం పుట్టకముందే సంభాల్ పట్టణం ఉందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సంభాల్ 5,000 ఏళ్ల క్రితం నాటిదని, హరి విష్ణు ఆలయాన్ని 1526లో ధ్వంసం చేసినట్టు మత గ్రంథాలు చెబుతున్నాయని తెలిపారు. చారిత్రక సత్యానికి ప్రతీక సంభాల్ అని అభివర్ణించారు. అనేకసార్లు ఈ విషయాన్ని బహిరంగంగానే తాను ప్రకటించానని అన్నారు. లక్నోలో బుధవారంనాడు మీడియాతో ఆయన మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని చూసి తాము గర్విస్తున్నామన్నారు. యావత్ ప్రపంచ ఒకనాటికి సనాతన ధర్మాన్ని అక్కున చేర్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.అన్ని మతాలను గౌరవిస్తాను, కానీ...'నేను ఒక యోగిని. అన్ని శాఖలు, మతాలను గౌరవిస్తాను. కానీ ఒకరి ఆరాధనా స్థలాన్ని మరొకరు బలవంతంగా ఆక్రమించుకోవడం, ఇతర విశ్వాసాలను ధ్వంసం చేయడం ఆమోదయోగ్యం కాదు. సంభాల్‌లో 68 యాత్రా ప్రాంతాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ 18 ప్రాంతాలను మాత్రమే గుర్తించాం. సంభాల్‌లో శివాలయానికి 56 ఏళ్ల తర్వాత జలాభిషేకం నిర్వహించాం" అని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.కాంగ్రెస్ తొలి కుంభమేళాలో అవినీతిప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల జరిగిన మహాకుంభ్‌ను కాంగ్రెస్ పార్టీ విమర్శించడాన్ని యోగి ఆదిత్యనాథ్ తప్పుపట్టారు. ఏమంచి జరిగినా దానిని వ్యతిరేకించడం వారికి అలవాటేనని అన్నారు.



కాంగ్రెస్ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు 1954లో తొలి కుంభమేళా జరిగిందన్నారు. అప్పట్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఆ తర్వాత ప్రతి కుంభమేళాలోనూ ఇది జరుగుతూనే వచ్చిందన్నారు. అవినీతి, అరాచకాలు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఇది దాస్తే దాగే విషయం కాదన్నారు

# ప్రభుత్వ ఉదాసీన వైఖరితో వేలాది ఎకరాల్లో ఎండుతున్న పంటలు : బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

**నల్గొండ :** సాగునీరందక వేలాది ఎకరాల్లో వరి పొలాలు ఎండిపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నట్లు బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి కారణమని ఆయన దుయ్యబట్టారు. బుధవారం నల్లగొండ మండల పరిధిలోని రాములబండ, రంగారెడ్డి నగర్ గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉదాసీన వైఖరి, తగిన సాగునీటి ప్రణాళిక లేని కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు చేతికండపోయినట్లు తెలిపారు. చెరువులు, రిజర్వాయర్లు పూర్తిగా దెబ్బతిన్నా ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. గ్రీన్ సిగ్నల్ లేని మోటార్లు, బోర్లు వేసినా భూగర్భ జలాలు అడుగంటడం, కరెంట్ సరఫరా సరిగ్గా లేకపోవడం వంటి సమస్యలతో రైతులు దిక్కుతోచని స్థితి ఉన్నారన్నారు.ప్రభుత్వ పథకాలు ఆచరణలో ఫెయిల్రైతుల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలు చేతులు కాల్చేలా మారాయన్నారు. పరిహారం లేకపోవడం, నష్టపోయిన రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం మౌనం వహిస్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి



తీసుకురానున్నట్లు చెప్పారు. రైతుల హక్కుల కోసం పోరాడుతూ, వారి సమస్యలను అధికారులకు, ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రెటరీ పొత్తపాక లింగస్వామి, మండల అధ్యక్షులు అనిల్, జిల్లా కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి, యువ మోర్చా నాయకుడు పెన్నింటి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో ఓయూకు రూ. 1000 కోట్లు కేటాయించాలి

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 1000 కోట్ల నిధులను కేటాయించాలని జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓయూ విద్యార్థులకు సీఎం ఫెలోషిప్ పథకం ప్రకటించాలని కోరారు. ఓయూ విద్యార్థులకు ఉచిత మెస్ వసతితో పాటు, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేయాలని అన్నారు.బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యా సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలు, యూనివర్సిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న యూనివర్సిటీల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, గర్ల్స్ కన్వీనర్ స్వాతి, నాయకులు వెంకటేష్, అంజి,క్రాంతి,విజయ్,తిరుపతి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు



# ప్రజాపాలనలో.. పార్కులకు ఏదీ రక్షణ?

**జవహర్‌నగర్, మార్చి 12 :** కాంగ్రెస్ పాలనలో పార్కులకు రక్షణ లేకుండా పోయింది. చెరువులు, ప్రభుత్వ స్థలాలు కాపాడుతామంటూ గొప్పలు చెబుతూ హైడ్రాను కేటాయించి హంగామా సృష్టించిన సీఎం రేవంత్‌రెడ్డికి నందనవనం పార్కు కనిపిస్తాలేదా..? అంటూ జవహర్‌నగర్ ఆనంద్‌నగర్ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ ఆనంద్‌నగర్‌కాలనీలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నందనవనం పార్కుకు 17 గుంటలు కేటాయించిన రూ. 35లక్షలతో సుందరీకరణ, జిమ్ పరికరాలతో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో నందనవనం పార్కును నామరూపాల్లేకుండా కబ్జా చేద్దామని చూస్తున్న బడానేతల భరతం పట్టి పార్కును కాపాడాలంటున్న ఆనంద్‌నగర్ కాలనీవాసులు.పట్టపగలే 20 మంది బౌన్సర్లు, కిరాయి మనుషులతో నందనవనం పార్కు వద్దకు వచ్చి పార్కు బోర్డును తొలగించి లోపలికి ప్రవేశించి జిమ్ పరికరాలు, ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఆనంద్‌నగర్‌కాలనీవాసులు ప్రాణాలకు తెగించి బౌన్సర్లను అడ్డుకునేందుకు వెళ్ళగా%ొ% బౌన్సర్లు తిరగబడ్డారు. వెంటనే కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించగా%ొ% ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. పార్కును మా కాలనీకి లేకుండా చేయాలని చూస్తున్న దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కబ్జాలకు



కొదవలేదని, ప్రభుత్వ స్థలాలు మిగిలేలా లేవని, ప్రజలు సేద తీరేందుకు పార్కులు దక్కేలాలేవని జవహర్‌నగర్ ప్రజలు మండిపడుతున్నారు. నందనవనం పార్కు కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేదిలేదని, మరో పోరాటానికి సిద్ధమవుతామని కాలనీవాసులు హెచ్చరించారు. ప్రాపర్టీ పార్కును ధ్వంసం చేసిన దుండగులపై జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వసంత తెలిపారు. కేసు నమోదుచే సుకున్నపో లీసులునిందితులపైచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం లేదు : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:** గవర్నర్ ప్రసంగంలో కొత్తం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు.బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడు తామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

# ఎన్నికల వాగ్ధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి : కొలిశెట్టి యాదగిరిరావు



**తుంగతుర్తి, మార్చి 12 :** తాము అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంతవరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని దుయ్యబట్టారు.ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను అందివ్వాలని, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ కు రూ.500 పథకం అమలుకావట్లేదని, అలాగే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇవ్వడం లేదని, రైతులకు రైతు భరోసా లేదని, సన్నధాన్యానికి ఇంకా అనేక మంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఇలా చెప్పుకుంటూ వెళ్తే అనేక సమస్యలను ఎకరువు పెట్టొచ్చన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, పాలబిందెల జానయ్య, బందు సోమయ్య, లింగయ్య, బాలయ్య, నర్సిరెడ్డి, సావిత్రి పాల్గొన్నారు.


# మిలటరీ కాలేజీలో 8వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం





**మేడ్చల్ మార్చి 12:** రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కాలేజ్‌లో(ఆర్ఐఎంసి) డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) లో 8వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రాంత విద్యార్థులకు 2025 జూన్ 1వ తేదీన (ఆదివారం) పరీక్షలను డైరక్టర్ యన్‌సీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు %ూఎవతీ.¯వశ్రీఖఅ- స్త్రఖఝ.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తులను వెబ్‌సైట్ నుండి సేకరించి పూర్తి అప్లికేషన్ ఫారములను పూర్తిచేసి రెండు ప్రతులను ఈ నెల 31వ తేది లోపు కేవలం డైరెక్టర్ %ూజజు=ు, ూదీ% స్టేడియం, బషీర్‌బాగ్, హైదరాబాద్ లో అందజేయాలని, ఇట్టి దరఖాస్తులను రాష్ట్రీయ ఇండియన్ మిలటరే కాలేజ్, డెహ్రాడూన్, ఉత్తరాఖండ్‌కు పంపకూడదని సూచించారు

# చర్మ సంరక్షణకు..



పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకుంటే చర్మానికి కావల్సిన తేమ లభిస్తుంది. దీంతో చర్మం సహజసిద్ధంగా మృదువుగా మారుతుంది. పొడిబారిన చర్మానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఈ కొబ్బరిలో ఉండే ఐరన్ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. దృఢంగా మారుతుంది. జుట్టు కుదుళ్ల నుంచి బలంగా ఉంటుంది. పచ్చి కొబ్బరిని తాజాగా ఉన్నది తీసుకోవాలి. దాన్ని 1 లేదా 2 చిన్న ముక్కలు తీసుకుని అవసరం అనుకుంటే కాస్త బెల్లంతోపాటు కలిపి తినాలి. రోజుకు 2 సార్లు కూడా దీన్ని తినవచ్చు. లేదా మీరు రోజూ తినే ఆహారాలపై పచ్చి కొబ్బరి తురుము చల్లి కూడా తినవచ్చు. ఇలా పచ్చి కొబ్బరిని తింటుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# గవర్నర్లు మారారు తప్ప ప్రసంగాలు మారలేదు

**హైదరాబాద్:** అసెంబ్లీలో గతేడాది గవర్నర్ ప్రసంగానికి.. ఈ సారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదని.. గవర్నర్లు మారడం తప్ప.. ప్రసంగాలు మారలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లుగా అబద్ధాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్‌తో చెప్పించిందన్నారు. గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనమన్నారు. రేవంతు అబద్దాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గవర్నర్ మహాత్మా గాంధీ చెప్పిన మాటలతో 32 పేజీల ప్రసంగం మొదలు పెట్టారని.. 'నిన్ను నువ్వు కనుగొనడానికి అత్యుత్తమ మార్గం ఇతరుల సేవలో నిమగ్నమవ్వడమే' అని.. నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అన్నారని.. ఎవరి లైవ్స్ ట్రాన్స్ ఫార్మ్ చేశారని ప్రశ్నించారు.ప్రజలు అభివృద్ధి చెందాలి.. కాంగ్రెస్ మంత్రులు కాదు..లగచర్ల, న్యాల్కల్, అశోక్‌నగర్‌లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అంటూ నిలదీశారు. ఇవాళ ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరుతో పెద్ద ట్రాన్స్ ఫార్మేషన్ చేశారని ఎద్దేశా చేశారు. ఇంక్లూసివ్ డెవలప్‌మెంట్ అంటే అన్ని వర్గాల ప్రజల డెవలప్‌మెంట్ కావాలని.. అంతే గానీ కాంగ్రెస్ మంత్రులు, నాయకుల డెవలప్‌మెంట్ కాదంటూ చురకలంటించారు. 20శాతం కమీషన్లు తీసుకోవడమేనా? మీరు చెప్పిన ఇంక్లూసివ్ డెవలప్‌మెంట్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజల సేవ ఎక్కడిది.. స్వయం సేవా, ఢిల్లీ సేవలో రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం



తరిస్తుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చారని.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే చోట రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పెట్టారని ఆరోపించారు. తెలంగాణ సంస్కృతి అభివృద్ధికి చేపట్టిన చర్యలుగా భావించాలా? అని ప్రశ్నించారు. వ్యవసాయం పెంచింది ఎవరు.. గొప్పలు చెబుతున్నది ఎవరు? అని నిలదీశారు.కోటి ఎకరాల మాగాణంగా మార్చింది కేసీఆర్ కాదా?34లక్షల ఎకరాల నుంచి కోటి ఎకరాల మాగాణంగా మార్చింది కేసీఆర్ కాదా? కాళేశ్వరం సహా ఇతర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో అది సాధ్యమైందన్నది వాస్తవమన్నారు. గొప్పగా చెప్పిన 260 లక్షల మెట్రిక‌టన్నుల ఉత్పత్తి రికార్డు కేసీఆర్ పదేళ్ల కృషితో సాధ్యమైందా? ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధ్యమైందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ అనేది పెద్ద బోగస్ అని, రూ.41వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి.. బడ్జెట్‌లో రూ.31వేల కోట్లు చెప్పి, 20వేలకోట్లు అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తమని, సిగ్గులేకుండా రూ.12వేలకు తగ్గించారని.. దాన్ని గొప్పగా గవర్నర్ ప్రసంగంలో చెప్పుకున్నారని విమర్శించారు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తున్నామని పచ్చి అబద్ధాలు గవర్నర్‌తో చెప్పించారన్నారు. ఇప్పటి వరకు కనీసం రూపాయి అయినా ఎవరి ఖాతాల్లో అయినా పడిందా? అని ప్రశ్నించారు.

రైతు వేదికలు కట్టింది ఎవరు?అసలు 566 రైతు వేదికలు కట్టింది ఎవరు ? అది కూడా మీ ఘనతేనా? అని నిలదీశారు. కేసీఆర్ చేసింది కూడా కేసీఆర్ ముందే మీ ఘనత గా చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. చేనేతలకు ఉన్న పథకాలన్నీ రద్దు చేసి.. వాళ్లను బలహీనం చేసి.. దెబ్బతీసి.. ఇప్పుడు కొత్త పథకాన్ని ప్రకటించారన్నారు. రుణమాఫీ, రైతు భరోసాలాగానే ఈ పథకం అమలు అంతేనా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి సన్నాలకు పరిమితం చేశారని, ఇంకా రూ.400కోట్లు పెండింగ్ ఉందని.. రూ.1200 కోట్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధమన్నారు. మీరు ఏర్పాటు చేసిన వ్యవసాయ కమిషన్ ఏం చేసిందని.. యాసంగిలో పంటలు వేయకండి అని చెప్పి ందని.. అంతకు మించి చేసిన పనేంటి అంటూ నిలదీశారు. 445 రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కనీసం రైతు బీమా డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు.

# బీజేపీ ప్రభుత్వం హామీలపై ఆప్ నిరసన ఉచిత గ్యాస్ సిలిండర్ ఎప్పుడిస్తారని ప్రశ్న



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో కొలువైన బీజేపీ ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మండిపడింది. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం లేదని ఆరోపించింది. ఆప్ కార్యకర్తలు బుధవారం ఢిల్లీలోని పలు చోట్ల నిరసనలు తెలిపారు. హోలీ సందర్భంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న బీజేపీ హామీని గుర్తు చేశారు. ఖాళీ గ్యాస్ సిలిండర్లు, ప్లకార్డులతో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆప్ నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాగా, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలైన అతిషి, బీజేపీతోపాటు ప్రధాని మోదీపై మండిపడ్డారు. మహిళలకు ఇచ్చిన రూ. 2,500 సహాయం, ఉచిత ఎల్పీజీ సిలిండర్లు వంటి వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. 'బీజేపీ, ప్రధాని మోదీ ఢిల్లీ ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారు. రూ. 2500 హామీ ఎన్నికల తాయిలంగా మారింది. హోలీ సందర్భంగా ఢిల్లీ మహిళలు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందాల్సి ఉంది. హోలీకి ఇంకా రెండు రోజులే ఉంది. ఢిల్లీ మహిళలు ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో బీజేపీ, వారి నకిలీ వాగ్దానాలకు వ్యతిరేకంగా మహిళలు ఖాళీ సిలిండర్లతో నిరసన తెలుపుతున్నారు' అని అన్నారు.

# రాజాపేటలో మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

రాజాపేట, :అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను అడ్డుకుంటారన్న నేపథ్యంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ చర్యను సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి నిరసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పెండింగ్ బిల్లులు చెల్లించేంతవరకు అసెంబ్లీ, సచివాలయం ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పెండింగ్ బిల్లులు రాక ఎంతోమంది మాజీ సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించేంత వరకు నిరసనలు తెలుపుతామన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపుకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఉద్యమకారుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, : తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వాన్ని నిలదీస్తానని అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే విస్మరించిందని అన్నారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి,అల్వాల్‌సర్కిల్‌ఉద్యమకారులుపాల్గొన్నారు

# అక్రమంగా ఆస్తి బదలాయింపు. కుత్బుల్లాపూర్ తహసిల్దార్‌పై కొనసాగుతున్న విచారణ

జగద్గిరిగుట్ట/దుండిగల్ : అక్రమ వారసత్వ హక్కు ముసుగులో జరిగిన భూ కుంభకోణం రెవెన్యూ అధికారుల మెడకు చుట్టుకుంది. కోర్టు ఆదేశాలతో జగద్గిరిగుట్ట పోలీసులు కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో రెహమాన్‌పై విచారణ కొనసాగిస్తున్నారు.కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధి గాజులరామారం డివిజన్ లాల్ సాబ్ గూడ సర్వే నెంబర్లు 402, 403, 422లో సుధాకర్ అనే వ్యక్తికి 5.2 ఎకరాల భూమి ఉంది. అతను ఐదేళ్ల కిందట, అతని భార్య అంతకుముందే చనిపోయారు. వారసత్వ హక్కు పేరుతో కర్నూల్‌కు చెందిన సుధాకర్ సోదరుడి కుమారుడు రెవెన్యూ అధికారులను సంప్రదించి ఆస్తి బదలాయించుకున్నాడు. ఈ నేపథ్యంలో తప్పుడు పత్రాలతో మార్పిడి జరిగిందని సుధాకర్ భార్య తరుపు బంధువులు కోర్టును ఆశ్రయించారు. సుధాకర్ హైదరాబాదులో చనిపోగా కర్నూల్‌లో చనిపోయినట్లు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. రెండు నెలల కిందట ఎమ్మార్వో పాత్రపై జగద్గిరిగుట్టలో, ఆస్తి పరిధిలోని సూరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. దీంతో ఏ పత్రాలు, వివరాలు ఆధారంగా భూమార్పిడి జరిగిందో విచారణ ప్రారంభించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఎమ్మార్వో రెహమాన్ అందుబాటులోకి రాలేదు. రెండు నెలలుగా విధులకు హాజరు కావడం లేదు. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాలు మేరకు పోలీసులు, రెవెన్యూ ఉన్నతాధికారులు శాఖపరమైన విచారణ చేస్తున్నట్లు జగద్గిరిగుట్ట సీఐ నరసింహ తెలిపారు.




# ఆడ వేషంలో వెళ్లి.. పెళ్లైన ప్రియురాలికి నిప్పంటించిన వ్యక్తి




**లక్నో:** ఒక వ్యక్తి ఆడ వేషంలో పెళ్లైన ప్రియురాలి ఇంటికి వెళ్లాడు. తనతో రావాలని ఆమెను బలవంతం చేశాడు. ఆ మహిళ నిరాకరించడంతో వెంట తెచ్చిన పెట్రోల్ పోసి నిప్పంటించాడు. (%మీజిఅ హాచ్ు ాజు భీజవీవ మీజిభీజీజవు ాజీభజవీ%) పారిపోయేందుకు టెర్రస్ పైనుంచి దూకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లాలో నివసించే 30 ఏళ్ల రేఖ ఇంటికి హర్యానాలోని హసన్‌పూర్ గ్రామానికి చెందిన బంధువైన 28 ఏళ్ల ఉమేష్ తరచుగా వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో వివాహిత అయిన ఆమెకు, అతడి మధ్య సంబంధం ఏర్పడింది. కాగా, గత ఏడాది ఆగస్ట్ 31న ఉమేష్‌తో కలిసి రేఖ ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నౌర్ జిల్లాలో రేఖ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఫిబ్రవరి 10న ఆమెను తీసుకువచ్చి కుటుంబానికి అప్పగించారు. ఈ సంఘటన తర్వాత రేఖ తన తప్పు తెలుసుకున్నది. ఉమేష్‌కు దూరంగా ఉంటున్నది.మరోవైపు మార్చి 11న ఉమేష్ లెహంగా ధరించాడు. మహిళ వేషంలో ఉన్న అతడు ఫ్రెండ్ బైక్‌పై రేఖ నివసించే గ్రామానికి చేరుకున్నాడు. ఏడు, ఐదేళ్ల వయస్సున్న పిల్లలు స్కూల్‌కు, వ్యవసాయ కూలీ అయిన భర్త పనికి వెళ్లడంతో రేఖ ఇంట్లో ఒంటరిగా ఉన్నది. ఆ సమయంలో ఉమేష్ ఆమె ఇంటికి వెళ్లాడు. తనతో ఒక వ్యక్తి ఆడ వేషంలో పెళ్లైన ప్రియురాలి ఇంటికి వెళ్లాడు. తనతో రావాలని ఆమెను బలవంతం చేశాడు. ఆ మహిళ నిరాకరించడంతో వెంట తెచ్చిన పెట్రోల్ పోసి నిప్పంటించాడు. పారిపోయేందుకు టెర్రస్ పైనుంచి దూకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వచ్చేయమని బలవంతం చేశాడు.కాగా, రేఖ నిరాకరించడంతో బాటిల్‌లో తెచ్చిన పెట్రోల్‌ను ఆమెపై పోసి ఉమేష్ నిప్పంటించాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయేందుకు టెర్రస్ పైనుంచి దూకడంతో ఆమెకు, అతడి మధ్య సంబంధం ఏర్పడింది.తీవ్రంగా గాయపడ్డాడు. మంటల్లో కాలుతున్న రేఖ అరుపులకు స్థానికులు అక్కడకు వచ్చారు. మంటలు ఆర్పి ఆమెను కాపాడారు.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. 70 శాతం కాలిన గాయాలైన రేఖతోపాటు టెర్రస్ పైనుంచి దూకడంతో తీవ్రంగా గాయపడిన ఉమేష్‌ను చికిత్స కోసం ఆగ్రాలోని ఎస్ఎన్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు. వారిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. వారిద్దరూ కోలుకున్న తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డిని సమాధి చేస్తాం







**ఉస్మానియా యూనివర్సిటీ :** మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజకీయంగా సమాధి చేస్తామని ఎంఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం కాకముందే వివిధ పోటీ పరీక్షల ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. పోలీసులు టెంట్ వేసేందుకు అనుమతించకపోవడంతో మండుటెండలో నల్లని గొడుగులతో విద్యార్థులు దీక్ష ప్రారంభించారు. అంతలోనే పోలీసులు రంగ ప్రవేశం చేసి దీక్షను భగ్నం చేశారు. దీక్షలో కూర్చున్న విద్యార్థి నేతలను అదుపులోకి తీసుకొని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను, మాదిగ జాతి నోటికాడి ముద్దను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దూరం చేస్తోందని మండిపడ్డారు. ఆయనను మాదిగ జాతి రాజకీయంగా భూస్థాపితం చేస్తుందని అన్నారు. అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలు, ఒత్తిళ్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేయకుండా ఉద్యోగ భర్తీ చేయడం వలన మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఉద్యోగాల భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగినా మాదిగ జాతికి అందే ఫలితం శూన్యమని అభిప్రాయపడ్డారు. తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు తమ నిరసనను ఆపేది లేదని స్పష్టం చేశారు. మాదిగలకు ద్రోహం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము శేఖర్, డాక్టర్ పల్లెర్ల సుధాకర్, రాజు, పరశురాము, జనపాల మహేష్, మంద అనిల్, కసర్ల సైదులు, సిద్ధార్థ, నరేష్, సతీష్, విజయ్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్:** గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉంది' కేటీఆర్ తెలిపారు. గవర్నర్ స్థాయిని ప్రభుత్వం దిగజార్చింది..'రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోనని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో




అబద్ధాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. గవర్నర్‌కే అవమానం..పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్ధాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి.పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నా మని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చు' అంటూ కేటీఆర్ విమర్శించారు.

## తెలంగాణ చిన్న"తిరుపతి" పై చిన్న చూపు



**నర్సింహులపేట, :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట మండల కేంద్రం శివారు ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువుదీరిన శ్రీ పద్మావతి, అలివేలుమంగ సమేత చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంపై నియోజకవర్గ ప్రజా ప్రతినిధి, దేవాదాయ శాఖ నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం ఘనంగా ఉన్నా కానీ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని, భక్తుల కొంగు బంగారమై పేరుగాంచిన ఆలయాన్ని నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల కంటే వైభవోపేతంగా నడిచిన ఇంద్రకీలాద్రిపై నేడు చిన్నచూపు చూస్తున్నారని శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు, ప్రజలు ఆరోపిస్తూ పలువురు విమర్శిస్తున్నారు. నేటి నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను సమకూర్చామని ఆలయ కార్యనిర్వాహణాధికారి కే వేణుగోపాల్ తెలిపారు.ఆలయ చరిత్ర.. ఇంద్రకీలాద్రి పర్వతంపై శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నెలవై ఉన్నారని స్థానికులు 1368లోనే స్థానికులు గుర్తించారు. నాడే ముందు నిలిచి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. విగ్రహాలను ప్రతిష్టించారు. అప్పటి నుంచి ప్రతి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు వారాంతపు జాతర జరుగుతుండడంతో బ్రహ్మోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. హెూలీ పౌర్ణమి రోజున స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు. భక్తుల విశ్వాసంతో రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాలకు వీరి సంఖ్య వేళల్లో ఉంటుంది.బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఇలా.. నేటి నుండి సేవా కాలం కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. 13న గురువారం బిందెతీర్థం, తీర్థప్రసాద గోష్టి, 14న శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం, సాయంత్రం నాలుగు గంటల నుండి బేరి పూజ, దేవత ఆహ్వానం, హెూమం బలిహరణం, రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహెూత్సవం జరుగుతుంది. 15న శనివారం ఉదయం బలిహరణం, పురవీధి సేవ, తీర్థ ప్రసాద గోష్టి ఉంటుంది. 16న ఆదివారం పూర్ణాహుతి, చక్ర తీర్థం పుష్పయాగం, ఏకాంత సేవ ఉత్సవ పరిసమాప్తి నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ వేణుగోపాల్ తెలిపారు.

## అన్నమయ్య జిల్లాలో ప్రైవేటు బస్సులు ఢీ




**అన్నమయ్య జిల్లా :** మదనపల్లి సమీపంలో రాయల్పాడు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏపీ-కర్ణాటక సరిహద్దుల్లో రెండు ప్రైవేటు ట్రావెల్ బస్సులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. ఈ ప్రమాదంలో 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను కోలార్, శ్రీనివాసపురం, మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు.

## విద్యుత్ స్తంభంపై చెలరేగిన మంటలు, తప్పిన ప్రమాదం



**ఆలేరు టౌన్, :** విద్యుత్ స్తంభంపై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమై మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగింది. షార్ట్ సర్క్యూట్ ఇందుకు కారణంగా తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంతపురి రోడ్డు లోని కూల్ డ్రింక్స్ ఏజెన్సీ సమీపంలో గల ఇనుప స్తంభంపై ఒక్కసారిగా మంటలు చెల్లరేగాయి.వెంటనే స్థానికులు గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో లైన్‌మెన్ రమేశ్ సమీపంలోని బిల్డింగ్ పైకి ఎక్కి నీళ్లు, కర్రలతో కొడుతూ మంటలు ఆర్పాడు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా అవుతుండడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. స్తంభంపై విచక్షణారహితంగా ఇంటర్‌నెట్, టీవీ కేబుల్ వైర్లు ఉండడంతో ప్రమాదం జరిగినటు సమాచారం

## రోజూ ఉదయం పచ్చికొబ్బరిని కచ్చితంగా తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



దైవానికి నైవేద్యంగా సమర్పించేందుకు హిందువులు తరచూ కొబ్బరికాయలను వాడుతుంటారు. అయితే కొందరు టెంకాయలను తెచ్చి అందులో ఉన్న కొబ్బరిని బయటకు తీసి దాంతో వంటలు కూడా చేస్తుంటారు. కొబ్బరికాయల్లోని కొబ్బరితో అనేక కూరలు కూడా తయారు చేయవచ్చు. కొబ్బరి పచ్చడి ఎంతో రుచిగా ఉంటుంది. ఇది అన్నం లేదా దోశ, ఇడ్లీ వంటి వాటిల్లోకి కూడా అద్భుతంగా ఉంటుంది. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా పచ్చి కొబ్బరిని తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. పచ్చి కొబ్బరిని తింటే లభించే ఎంసీటీలు మన మెదడును కూడా ఉత్తేజంగా మారుస్తాయి. దీంతో ఆందోళన

## 30 రోజుల కాల్పుల విరమణకు అంగీకరించిన జెలెన్‌స్కీ

**జెడ్డా:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కాల్పుల విమరణకు అంగీకరించినట్లు తెలుస్తోంది. అమెరికా చేసిన ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. తక్షణమే 30 రోజుల పాటు కాల్పుల విమరణ పాటించాలని అమెరికా తన ప్రతిపాదనలో పేర్కొన్నది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో అమెరికా ప్రతినిధులతో ఉక్రెయిన్ బృందం జరిపిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. రెండు దేశాల సీనియర్ అధికారుల భేటీ తర్వాత ప్రకటన రిలీజ్ చేశారు.కాల్పుల విరమణ ఒప్పందాన్ని రష్యాకు చేరవేస్తామని అమెరికా తెలిపింది. అయితే ఉక్రెయిన్‌పై విధించిన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇంటెలిజెన్స్ షేరింగ్, సెక్యూర్టీ సహకారం ఇవ్వనున్నట్లు తెలిపింది. శాంతి దిశగా అడుగులు వేసేందుకు రెండు దేశాలకు చెందిన ప్రతినిధులు మళ్లీ చర్చలు చేపట్టనున్నారు. చర్చల ప్రక్రియలో రష్యా ప్రమేయాన్ని అమెరికా ఆశిస్తున్నది. అలాగే ఆ ప్రక్రియలో యురోపియన్ దేశాలు ఉండాలని ఉక్రెయిన్ కోరుతున్నది.ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధానికి ఆపేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. సౌదీలో జరిగిన మీటింగ్‌లో.. ఉక్రెయిన్, అమెరికా ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం ఉక్రెయిన్ 30 రోజుల పాటు కాల్పుల విమరణ పాటించనున్నది.



అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్ మైక్ వాల్జ్.. ఉక్రెయిన్ అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్ బృందంలో అధ్యక్షుడు జెలెన్‌స్కీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఉన్న ఆండ్రీ యెర్మాక్, విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహ, డిఫెన్స్ మంత్రి రుస్తెం ఉమెరోవ్, ఇతరులు ఉన్నారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్ రెండు దేశాల సీనియర్ అధికారుల భేటీ తర్వాత ప్రకటన రిలీజ్ చేశారు.కాల్పుల అమెరికా తెలిపింది. అయితే ఉక్రెయిన్‌పై అమెరికా వెల్లడించింది.కూడా మీటింగ్‌లో పాల్గొన్నారు.ఉక్రెయిన్‌తో తాత్కాలిక కాల్పుల విరమణకు రష్యా అంగీకరిస్తుందన్న అభిప్రాయాన్ని అమెరికా మంత్రి మార్కో రూబియో వ్యక్తం చేశారు. ఒప్పందంపై రియాక్ట్ అయిన జెలెన్‌స్కీ.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్ మైక్ వాల్జ్.. ఉక్రెయిన్ అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్ బృందంలో అధ్యక్షుడు జెలెన్‌స్కీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఉన్న ఆండ్రీ యెర్మాక్, విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహ, డిఫెన్స్ మంత్రి రుస్తెం ఉమెరోవ్, ఇతరులు ఉన్నారు.ఒకవేళ రష్యా అంగీకరిస్తే, తక్షణమే కాల్పుల విరమణ అమలులోకి వస్తుందన్నారు. త్వరలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ట్రంప్ కలుసుకోనున్నారు. ఆ భేటీలో షరతులపై తుది అంగీకారం జరిగే అవకాశాలు ఉన్నాయి.

## రైలు హైజాక్ ఘటనలో 27 మంది ఉగ్రవాదులు హతం

**బలోచిస్తాన్:** పాకిస్థాన్‌లోని బలోచిస్తాన్‌లో జాఫర్ రైలును హైజాక్చేసిన ఘటనలో.. 27 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. సుమారు 155 మంది ప్రయాణికులను ఆ రైలు నుంచి రక్షించారు. మస్కఫ్ టన్నెల్ వద్ద ఆ రైలును దుండగులు అడ్డుకున్నారు. ట్రాక్‌ను పేల్చి.. డ్రైవర్‌ను షూట్ చేసి రైలును ఆపిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. క్వెట్టా నుంచి పెషావర్ రైలు బయలుదేరిన సమయంలో దాంట్లో సుమారు 450 మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. తాజా ఆపరేషన్‌లో పది మంది భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. చివరి మిలిటెంట్‌ను హతమార్చే వరకు ఆపరేషన్ కొనసాగుతుందని అధికారులు చెప్పారు.పంజాబ్, సింధ్ ప్రాంతాల నుంచి బలోచిస్తాన్ వెళ్లే అన్ని రైళ్లను రెస్క్యూ ఆపరేషన్ వల్ల రద్దు చేసినట్లు పాకిస్థాన్ రైల్వే శాఖ పేర్కొన్నది. ఇవాళ ఉదయం జాఫర్ రైలు నుంచి 57 మంది ప్రయాణికుల్ని రెస్క్యూ చేసినట్లు రైల్వే అధికారులు చెప్పారు. వాళ్లను క్వెట్టాకు తరలించారు. ఇక మరో 23 మంది




ప్రయాణికుల్ని మాచ్‌కు పంపించారు. భద్రతా దళాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాక, మిలిటెంట్లు చిన్న గ్రూపులుగా విడిపోయారని అధికారులు తెలిపారు.దాడికి పాల్పడిన వ్యక్తులు శాటిలైట్ ఫోన్లతో అంతర్జాతీయ కాల్స్ మాట్లాడుతున్నట్లు గుర్తించారు. కొండలు, లోయ ప్రాంతాలు కావడంతో.. రైలు హైజాక్ అయిన ప్రాంతానికి వెళ్లడానికి భద్రతా దళాలు తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాయి. జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపేందుకు మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న మాస్టర్‌మైండ్‌తో రైలు హైజాక్ నిందితులు టచ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.బాంబులతో రైల్వే ట్రాక్‌ను పేల్చిన తర్వాత.. మస్కఫ్ టన్నెల్‌కు సమీపంలో రైలు ఆగిపోయినట్లు పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ బోర్డర్ సమీపంలో ఉన్న పర్వత ప్రాంతాల్లో రైలును ఉగ్రవాదులు ఆధీనంలోకి తీసుకున్నారు.

## 80 వేల డాలర్లు డిస్కౌంట్ లేదు.. టెస్లా కారు కొన్న డోనాల్డ్ ట్రంప్

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎలన్ మస్క్ కంపెనీ టెస్లాకు చెందిన కారును కొనుగోలు చేశారు. ఆ ఎరుపు రంగు ఎలక్ట్రిక్ కారు ఖరీదు 80 వేల డాలర్లు. అయితే ఎటువంటి డిస్కౌంట్ తీసుకోకుండానే ఆ కారును కొన్నట్లు ట్రంప్ తెలిపారు. వైట్‌హౌజ్‌లో ఆ కారును ప్రదర్శించారు. ఆ సమయంలో ట్రంప్‌తో పాటు ఎలన్ మస్క్ కూడా ఉన్నారు. ఇద్దరు కారులోకి ఎక్కి కాసేపు ముచ్చటించారు. మస్క్‌కు చెందిన ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లాకు ప్రస్తుతం అమెరికా మార్కెట్‌లో డిమాండ్ లేదు.మోడల్ ఎక్స్ కారు కొన్న ట్రంప్ .. డ్రైవర్ సీటులో కూర్చున్నారు. ఆ కారు అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు. ప్యాసింజర్ సీటులో మస్క్ కూర్చున్నారు. స్టార్ట్ చేసిన కొన్ని సెకన్లలోనే 95 కిలోమీటర్ల వేగాన్ని కారు ఎలా అందుకుంటుందో ట్రంప్ తెలుసుకున్నారు. ట్రంప్ తన కొత్త కారును టెస్ట్ డ్రైవ్ చేయలేదు. కేవలం డ్రైవర్ సీటులో మాత్రమే కూర్చున్నారు. తన టెస్లా కారును .. వైట్‌హౌజ్ సిబ్బంది వాడనున్నట్లు తెలిపారు కొత్త టెస్లా కారు ఖరీదు సుమారు 80



వేల డాలర్లు. అయితే పూర్తి డబ్బులు పెట్టి ఆ కారను ట్రంప్ ఖరీదు చేశారు. దీని కోసం ఎటువంటి డిస్కౌంట్ ఆయన తీసుకోలేదు. మస్క్ తనకు డిస్కౌంట్ ఇస్తారని, కానీ తాను తీసుకోవడం లేదన్నారు. మస్క్ దేశభక్తుడు అంటూ ట్రంప్ కీర్తించారు. ఇటీవల ట్రంప్ సుంకాలు విధించడంతో.. మస్క్‌కు చెందిన ఎలక్ట్రిక్ టెస్లా కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయిన విషయం తెలిసిందే. సోమవారం టెస్లా కంపెనీ షేర్లు 15 శాతం పడిపోయాయి.

# గజ్జలమ్మదేవి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి





**నారాయణపేట్ జిల్లా :**రాజ్ కుమార్ రెడ్డిని సత్కరించిన దేవాలయ నిర్వాహకులు, గ్రామస్థులు, యువకులు నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామంలోని శ్రీ గజ్జలమ్మదేవి దేవాలయంలో జాతరకు బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, యువకులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను మాజీ సర్పంచులు, గ్రామస్థులు, దేవాలయ నిర్వాహకులు శాలువలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంత్, రుద్రారెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, గోపాల్ గౌడ్, ఎం.సంతోష్, కె.లక్ష్మణ్, చామకూర నగేష్, కృష్ణ, అనిల్, గ్రామపెద్దలు రవిగౌడ్, ఓబన్న, శంకర్, వెంకటప్ప, మోహన్, వీరన్న గౌడ్, నర్సింహులు, రాఘవరెడ్డి, శివాజీ కమిటీ సభ్యులు సాయికుమార్, ఆంజనేయులు, రాజు, గోపి, భీమేష్, కావేష్, అధిక సంఖ్యలో యువకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూకల శ్రీరంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వాస్తవ్యులు నూకల శ్రీనివాస్ రెడ్డి మరణించిన నేపథ్యంలో హైదరాబాద్ లోని వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల శ్రీరంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డిఈ కార్యక్రమంలో మరిపెడ మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుద.

## దినేష్-దివ్య ల వివాహవేడుకకు హాజరై టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



**-మహబూబాబాద్ :**మహబూబాబాద్‌లో జరిగిన ప్రముఖవ్యాపారవేత్త, మహబూబా బాద్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ సుధగాని మురళీగౌడ్-కవిత దంపతుల కుమారుడు దినేష్-దివ్యల వివాహవేడుకకు హాజరై ఆశీస్సులు అందజేసిన కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం వి రమణ, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లుగౌడ్, గౌరవ సలహాదారు రాజేందర్ గౌడ్, టియుడబ్ల్యూజ (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, కేజికేఎస్ జిల్లాఅధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్, గౌడసంఘ నాయకులు గునిగంటి రాజన్న తదితరులు..పాల్గొన్నారు

## విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్



**తొర్రూరు:**యాదాద్రి భువనగిరి జిల్లా లోని స్వర్ణ గిరి ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత పేరిణి నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు.శ్రీ రాగ రమ్య కల్చరల్,సోషల్ యాక్టివిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్ణగిరి ఆలయంలో క్లాసికల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్టివల్ పేరిట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, స్థానికుల నడుమ ప్రదర్శించిన పేరిణి సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది.విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థులు, మాస్టర్ రాజేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు జాహ్నవి, లాస్విత, మహాన్య, సాయి సహస్ర, ప్రీతిక, విద్వాణి , ఆరోహి, మనస్విని, శ్రీవల్లి, నిశ్చల, నిక్షిప్త అన్వి , కారుణ్య, మణిద్వీప, ఈశా తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

## తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం:**తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా బడ్జెట్ లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదు కోవాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ కోరారు బుధవారం ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రమాదాల నివారణకు రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసేవారందరికీ వెంటనే ఇచ్చి ప్రమాదాలను నివారించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి రక్షణ కవచం స్కీ%శీ%ను ప్రారంభించి 9 నెలలు గడిచిన స్కీం పూర్తిగా అమలు కాలేదని రెండు లక్షల మందికి పైగా ఇవ్వాల్సిన రక్షణ కవచాలను కేవలం 18 వేల మందికి మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు.9 నెలలు గడిచిన ఇంకా పూర్తిస్థాయిలో ఈ స్కీంను అందించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడి 43 మంది మృతి చెందారని వారికి ఎక్స్ గ్రేషియా తక్షణమే విడుదల చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు.ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవిందన్న గీత కార్మికుడు రక్షణ కవచం వాడటం వల్ల తాటి చెట్టు పైనుండి జారిపడినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అందరికీ కూడా ఈ కవచం అందిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని ఆశ భావం చేశారు.గత మూడు సంవత్సరాల నుండి తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన 66 మందికి హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శివ విజయ్ కుమార్ గౌడ్ ఉచిత వైద్యం అందిస్తున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత బడ్జెట్ సమావేశాల సందర్భంగా సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ చేసుకొని బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు సురేందర్ గౌడ్,రవిగౌడ్,వెంకప్పగౌడ్,నారాయణ గౌడ్, నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని పార్లమెంట్లో మాట్లాడిన బిజెపి ఎంపీ డీకే అరుణ వైఖరిని ఖండిస్తున్నాము





**-మహబూబాబాద్ :**ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరిని ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి పార్టీ వైఖరిలో భాగంగా మహబూబ్ నగర్ బిజెపి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పార్లమెంట్లో మాట్లాడ టాన్ని తెలంగాణ గిరిజన సంఘం మహు-బాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వెంకన్న నాయక్, బి. హరి నాయక్ లు తీవ్రంగా ఖండించారు.బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజన తెగలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టింది. మళ్లీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి డిమాండ్ చేస్తున్న ది.గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం డీకే అరుణ కి తెలియదని కాదు. గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగ బద్ధంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాల ను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పాయి. అందులో నాగరిక సమాజానికి దూరంగా ప్రత్యేకంగా జీవించాలి.ప్రత్యేక భాష. ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలు. ఇతర ప్రజలతో బిడియంగా సిగ్గుతో జీవిస్తుండటం. ఆర్థిక వెనకబాటు. ఈ లక్షణాలు ఏవి వాల్మీకి బోయలకు లేవని గిరిజన సంస్కృతిక అధ్యయన సంస్థ సెంట్రల్ యూనివర్సిటీ ఆంత్రో పాలజీ ద్వారా చేయించిన నివేదికను 2007లోనే ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి నివేదిక సమర్పించింది.అయినా తిరిగి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా తెల్లప్ప కమిషన్ ద్వారా అధ్యయనం చేయించి అసెంబ్లీలో తీర్మానం చేయించారు. చెల్లప్ప కమిషన్ చల్లని చిత్తు కాగితం అని ఆనాడే గిరిజన సంఘాలు అడ్డుకొని నిలదీశాయి. అయినా వినకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వలనా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు బుద్ధి చెప్పారు. ఇప్పటికే ఉన్న గిరిజన తెగల్లో ఆర్థిక అసమానతలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనే డిమాండ్ గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి గిరిజన తెగల లక్షణాలు లేకున్నా తన రాజకీయ అవసరాల కోసం తెగల జాబితాలో కలపాలని అనేక కుట్రలు చేస్తోంది. దేశంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండానే 2023లో దేశవ్యాప్తంగా 15 కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసింది. అటువంటి కుట్రలో భాగంగానే తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి బోయలను బలవంతంగా ఎస్టీ జాబితాలో కలిపేందుకు బిజెపి పార్టీ కుట్రపూరితంగానే ప్రశ్నిస్తున్నది. దీనికి వ్యతిరేకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గిరిజన తెగల ప్రజలు,గిరిజన సంఘాలు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపునిస్తున్నది.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

### నర్సింహులపేట తహశీల్దార్ పి నాగరాజు



**నర్సింహులపేట:**ప్రగతి సేవాసమితి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని నర్షింహులపేట మండల తహశీల్దార్ పి నాగరాజు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్షింహులపేట మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం.నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్షింహులపేట మండల తహశీల్దార్ పి నాగరాజు, అతిథులుగా ఎంపీడీఓ యాకయ్య, ఎస్సై మాలోత్ సురేష్,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు.ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక,ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం, వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుం దని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలొ 92 మందికి పరీక్షలు చేయగా 42 మందిని శంకర కంటి ఆసుపత్రి హైద్రాబాద్‌కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్,క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, మహబూ బాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు,నర్షింహుల పేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, చిన్న గూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ, ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుప్పాల ఉమాదేవి,ఐకెపి సిబ్బంది సత్యనారాయణ, మల్సూర్, సమ్మయ్య, నర్సయ్య,భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి,ఆశ వర్కర్లు వెంకటలక్ష్మి, జ్యోతి,సరస్వతి,ప్రగతి సేవా సమితి విలేజ్ కో ఆర్డినేటర్ లు కృష్ణమూర్తి,తుల్సా నాయక్,సతీష్, సంధ్య, మంజుల,శిరీష,శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలకు డ్రాయింగ్ కళ సృజనాత్మకతనూ పెంపొందించాలి

### షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్



**మహబూబాబాద్ :** ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో కమ్యూనిటీ హాల్ నందు క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా గ్రామాలలో ఉన్న అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పిల్లలని ఎంపిక చేసి వారి యొక్క నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసే ప్రదర్శనలో భాగంగా ఉత్తమ ప్రదర్శననూ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వారి యొక్క నైపుణ్యాన్ని బయటికి చూపే కార్యక్రమంలో భాగంగా, రంగుల కళ గురించి పెయింటింగ్ కలలో పిల్లలకు డ్రాయింగ్స్ పెయింటింగ్ అలాగే 2డి, 3డి క్రియేటివిటీని నేర్పించడం జరిగింది. పిల్లలో గల సృజనాత్మకతను పెంపొందించడానికి పలు రకాల ఆక్టివిటీస్లను, కార్యక్రమాలు ప్రథం సంస్థ వాళ్లు అవగాహన కల్పించడానికి శిక్షణ ప్రతి సంవత్సరం, కొన్ని పాఠశాలలు ఎంపిక చేసి వారికి ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రథమ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి, సరిత, క్రియేటివిటీ క్లబ్ కో-ఆర్డినేటర్ మల్లయ్య, షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గప్రసాద్ లు పిల్లల నైపుణ్యాన్ని చూసి, వారికి ప్రోత్సాహంగా ఉండే విధంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివరించారు.

# గీతా కార్మికునికి గోపా నాయకుల పరామర్శ



**తొర్రూరు:**మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రావుల దామోదర్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి కాలు విరగడంతో బుధవారం గోపా సంఘం నాయకులు సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు నుంచి పడిన గీత కార్మికులను ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేసియా ఇచ్చి ఆదుకోవాలని, అంగవైకల్యం చెంది ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని, తాటి కల్లు అమ్ముకొని జివించే గీత కార్మికులకు ఆర్థిక సహాయం, కాటమయ్య రక్షణ కవచాలు కూడా వెంటనే గీత కార్మికులకు ఇవ్వాలని అన్నారు. కల్లు గీత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర గౌడ సంఘం తొర్రూరు అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్,గౌడ సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు రావుల సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పెంచికల్ పేట్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీఓ...





**పెంచికల్ పేట్:మార్చి 12,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించడం జరిగింది.పర్యటనలో భాగంగా లోడ్ పల్లి గ్రామ పంచాయతీ లో ఉపాధి హామి లో నీటి సంరక్షణ పనులను పరిశీలించడం జరిగింది. ఉపాధి హామి పని ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది.పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కూలీలు కనీసం 200 నుండి 300 వరకు వేతనం పడేలాగా కొలతల ప్రకారం పని చేసి, ఉదయాన్నే పని ముగించుకోవాలని మరియు వేసవి కాలం లో తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. లేబర్ డిమాండ్ పెంచి ఎక్కువ మొత్తం లో కూలీలు పనికి వచ్చేలాగప్రయత్నం చేయాలని,సదరు ఫీల్డ్ అసిస్టెంట్ మరియు పంచాయతీ కార్యదర్శులను,కొండపల్లిలో ఉపాధి హామిలో భాగంగా జరుగు తున్న ఫారం పాండ్ పని నీ సందర్శించడం జరిగింది. పని ప్రదేశంలో లేబర్ డిమాండ్ పెంచాలని, వేతనం అధిక మొత్తంగా పొందే విధంగా కూలీలతో పని చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.తదుపరి నర్సరీ సందర్శించి మొక్కలు వంద శాతం జర్మినేషన్ వచ్చేలా సిబ్బంది తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.కొండపల్లి గొల్లవాడ లోని పాఠశాల ను సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఇట్టి పర్యటనలో ఈ సి జైహింద్, టి ఏ మహేష్,పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, శ్రీధర్, ఎఫ్ ఏ లు రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జూట,పార్టీ నాయకులు జుట

**ముఖ్యమంత్రితో హామీని ఇప్పించిన మండలాన్ని ఏర్పాటు చేయలేని అసమర్థ మాజీ ఎమ్మెల్యే,**
**పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మండలం ఏర్పాటు చేయలేని మీరు, మాట్లాడే హక్కు మీకు ఎక్కడిది...?**
**అధికార బలంతో అర్ధరాత్రి దీక్ష శిబిరాన్ని భగ్నపరిచిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే...**
**ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న దీక్షాపరులను సంఘీభావం తెలపని అసమర్థుడు మహా రెడ్డి భూపాల్ రెడ్డి...**
**ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...**



**సంగారెడ్డి కంగ్టి,మార్చ్ 12** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో బుధవారం పాత్రికేయుల సమావేశాన్ని తడ్కల్ మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడ్కల్ ను మండల కేంద్రంగా అల్లాదుర్గం బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,సభాముఖంగా నిజాంపేట్,తడ్కల్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం పెద్ద పని కాదు అన్న ముఖ్యమంత్రి,పది సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో తడ్కల్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేని అసమర్థులు నిన్నటి రోజున మండల ప్రస్తావన లేవనెత్తడం సిగ్గుచేటని మండిపడ్డారు.మీ పాలన కొనసాగుతున్న తరుణంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న దీక్షాపరులకు కించపరిచిన స్థానిక నాయకులు,వారి ప్రాణాలతో చెలగాటమాడడానికి వెనకడుగు వేయని జెడ్పిటిసి,మండల ఏర్పాటుపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.గతంలో మండలాన్ని ఏర్పాటు చేయలేని అసమర్థులు అవగాహన లేనివారు, చేతకాని వారు, మీరేనని మర్చిపోయి. అధికారంలో ఉన్న ప్రభుత్వంపై బురద చల్లడమే అని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు,అభివృద్ధి చేసిన ఘనత,కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. అధికారంలో ఉన్న మీరు మండలం ఏర్పాటుకై తీర్మాణలను ఇవ్వకూడదని గ్రామస్థాయి నాయకులకు ఉసిగొల్పిన నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మహా రెడ్డి భూపాల్ రెడ్డి, మాత్రమేనని ప్రజలు ఛీ కొడుతున్నారు.గతంలో మీరు ఏర్పాటు చేయలేని మండల కేంద్రాన్ని,అత్ త్వరితగతిన మండల ఏర్పాటుపై మా ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే ఎంపీ రాత్రిన్ పగళ్ళు లెక్క చేయకుండా మండలం ఏర్పాటుకు కృషి చేయడంతోనే మొన్నటికి మొన్న అభ్యంతరాలు తెలిపిన గ్రామాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం ఆయా గ్రామాలలో గ్రామ ప్రజల అభ్యంతర వాంగ్మూలాన్ని సేకరించిన నివేదికను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, నాయకులు పెద్ద మల్లారెడ్డి,డాక్టర్ హమీద్,ముల్తాని బాబు సాబ్,వల్మూరే జ్ఞానేశ్వర్ రావు,కోటగిరి మనోహర్,సుదర్శన్ రావు,ఆకుల రాములు, కర్ణం శ్రీనివాస్,కృష్ణారెడ్డి, మారుతీ రావు,రుస్తుం సమీర్,

# నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న బూసు రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసు రెడ్డి పాండురంగారెడ్డి



**గుర్రంపోడు : మార్చి 12,** : నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడు మండలం, చామలేడు గ్రామం అయినటువంటి ఆవుల ఏసు-శోభ పిలుపు మేరకు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు దివ్య, ప్రవీణ్, ప్రభాస్ లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ, గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,పిట్టల గూడెం మాజీ ఉప సర్పంచ్ కుంభం ప్రశాంత్ రెడ్డి, చామలేడు రిపోర్టర్ దోటి గణేష్ యాదవ్,జాల చిన్న సత్తయ్య, మాజీ యంపిటిసి దోటి చంద్రమౌళి యాదవ్, పొగాకు కొండలు,ఆవుల చిన్నయ్య, వెంకటయ్య,దోటి భూషయ్య యాదవ్,జాల నవీన్, కిరణ్,చామల మధుసూదన్ రెడ్డి,గజ్జల శివారెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,ఇగ్రం లింగస్వామి,రంగుండ్ల హనుము నాయక్,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,పోలోజు రమేష్ చారి మరియు చామలేడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైన ముడుసు శ్రీకాంత్



**గుర్రంపోడు :మార్చి 12,:** గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాల్లో 900 మార్కులకు 475 మార్కులు సాధించి డిప్యూటీ కలెక్టర్ స్థాయి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. శ్రీకాంత్ 1 నుండి 5 తరగతి వరకు జిన్నాయి చింతలోని ప్రాథమిక పాఠశాలలో, 6 నుండి 10వ తరగతి వరకు గుర్రంపోడు మండల కేంద్రం లోని నవోదయ ఉన్నత పాఠశాలలో,కొండమల్లేపల్లి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బీఎస్సీ,హైదరాబాదు నిజాం కాలేజీ నందు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసి తన ప్రతిభతో రైల్వే, ఫారెస్ట్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ ఉద్యోగాలకు ఎంపికై ప్రస్తుతం పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ.. ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ స్థాయి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. చిన్నతనం లోనే తల్లిదండ్రులను కోల్పోయిన శ్రీకాంత్ పట్టుదలతో చదివి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ. గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా జిన్నాయిచింత గ్రామస్తులు, ఆయన స్నేహితులు, చిన్ననాటి ఉపాధ్యాయులు శ్రీకాంత్ ను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో గురువులు నేర్పిన క్రమశిక్షణాయుతమైన విద్యా బోధన వల్ల తాను జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగానని, తనకు చదువు నేర్పిన గురువులకు కలకాలం రుణపడి ఉంటానని తెలియజేశారు.

## పారిశుధ్య కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు.. లంబాడి గూడా జీపీ..



**బెజ్జూర్ :మార్చి 12,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం కేంద్రంలోని లంబాడిగూడ జీపీ పారిశుధ్య కార్మికులకు గత 6.నెలల జీతం రానందున, కిరాణా, పలు షాపులలో అప్పుల పాలై ఉన్నామని, జీపీ లో ప్రతి రోజు ఉదయం నుండి సాయకాలం వరకు పనులు చేస్తున్నామని, అయినా మాకు జీతాలు రాలేదని, అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని, మురికికాలువలు, చెత్తచెదారం, దుర్వాసంతో ఉన్న పనులు చేస్తున్నా మని, అన్ని తట్టుకొని పనులు చేస్తే మాకు నెల నెల జీతాలు సరిగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మా కష్టాన్ని పనులు చూసైనా మా బాధను చూసైనా మాకు జీతాలు ఇవ్వాలనిలంబాడిగూడ పారిశుధ్య కార్మికులు అశోక్, మల్లయ్య ఒక ప్రకటనలో వేడుకుంటున్నమని తెలిపారు.

## సోమిని గిరిజనఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్టు అందజేసిన ఎస్సై ప్రవీణ్ కుమార్.....



**బెజ్జూర్ :మార్చి 12,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని సోమిని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బుధ వారం ఎస్సై ప్రవీణ్ కుమార్ వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచిం చారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి పోలీసు ఉద్యోగాలు ప్రత్యేకత ఉంటుందన్నారు.వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,పోలీసులు,విద్యార్థులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలి

**హుజూర్ నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 3వ రోజు రిలే నిరాహార దీక్ష.**



**హుజుర్నగర్ మార్చి12 :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య పద్మ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే అంతవరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 అన్ని రకాల పోటీ పరీక్ష ఫలితాల ను వర్గీకరణ అమలు అయ్యేంతవరకు నిలుపుదల చేయాలని. రాష్ట్రస్థాయి రిలే నిరాహార దీక్షలు కార్యాచరణ పిలుపునివ్వడంతో హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 3 రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు చింతిర్యాల నాగయ్య. మాజీ జడ్పీటీసీ గల్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ బాబు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద వెంకటేశ్వర్లు, రెడపంగు వెంకటేశ్వర్లు, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు గుండుపంగ బాబు, ప్రధాన కార్యదర్శి,మంద నాగరాజు, కోశాధికారి సోమపంగు రవీంద్ర, పల్లె క్రాంతి, రెడపంగు రాజేష్. మెరిగ గురవయ్య,మేరిగ సాయి, తదితరులు రియలే నిరాహార దీక్ష కొనసాగించడం జరుగుతుంది.

# నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన ఆంధ్ర ఎస్సై సీతారాం

**ఆంధ్ర ఎస్సై సీతారాంకి అభినందనల వెల్లువ.**



**విజయనగరం జిల్లా మెంటాడ:మార్చ్ 12,**
మెంటాడ మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండ లింగాల వలస పంచాయతీ మధుర గిరిజన గ్రామానికి చెందిన పాడి లక్ష్మణరావు గత జనవరి నెలలో అనారోగ్యంతో మరణించటంతో భార్య లక్ష్మి, ముగ్గురు ఆడబిడ్డలను చదివించడంలోనూ, సాకటంలోనూ ఇబ్బంది ఎదుర్కొంటుండగా మూర్తి భవించిన మానవత్వంతో నేనున్నానంటూ భరోసాతో ఆంధ్ర ఎస్సై కే సీతారాం వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి ధైర్యం చెప్పి తన వంతు సహాయంగా 5000/- రూపాయలు నగదును, కుటుంబానికి అవసరమైన నిత్యవసర సరుకులను అందజేసి మరొక్కసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే అనేక గిరిజన గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పిస్తూ వారి పరిస్థితులను తెలుసుకుంటూ వారికి చేయోతనిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీటిని బట్టి మండలంలో ఆయనకు ఎంతోమంది అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.నా కష్టాన్ని నా ఇబ్బందులను గుర్తెరిగి నా బిడ్డలు చదువుకై, నా కుటుంబ పోషణకై ఎంతో సహాయం చేసిన ఆంధ్ర ఎస్సై గారికి బాధితురాలు లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## జాగ్రత్తలతో క్షయ వ్యాధిని అరికట్టవచ్చు...



**మన్యం పార్వతీపురం,సాలూరు,మార్చి 12 :**ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం మార్చి 24 సందర్భంగా అవగాహన కల్పించారు.చీపురువలస లో (మామిడిపల్లి) పొలం పనులు చేస్తున్న ఉపాధి కార్మికులకు టిబి పై అవగాహన టిబి స్క్రీనింగ్ చెయ్యటం జరిగింది.
టిబి లక్షణాలు : రెండు వారాలకు మించి దగ్గు,రెండువారలకు మించి జ్వరం,దగ్గుతున్నప్పుడు కఫము ద్వారా రక్తపు జీరలు పడటం.బరువు తగ్గుట, ఇలాంటి లక్షణాలు వుంటే వెంటనే దగ్గర లో ఉన్న డాక్టర్ ని సంప్రదించాలి.అలాగే మంచి పోషకాహారం తీసుకోవాలి అని చెప్పడం జరిగింది.టిబి నిర్ధారణ అయితే 6 నెలలు పాటు ఉచితంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో సిబ్బంది పర్యవేక్షణలో ఉచితంగా మందులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో, నరేష్ టిబి సూపర్వైజర్ , ఆశ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భట్టుపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు.....



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:మార్చి 12**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం ధరిగాం ఫారెస్ట్ చెక్ పోస్ట్ కెనాల్ దగ్గర ప్రభుత్వ ఆదేశాల మేరకు బట్టుపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడం జరిగింది. సదరు కూలీలు పనిచేస్తున్న సందర్భంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి వచ్చి మహిళా కూలీలు అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ దౌర్జన్యం చేస్తూ కూలీల యొక్క వాహనాల చాబిలు ( తాళాలు ) గుంజుకుని మిమ్మల్ని ఎవరు పనికి పెట్టారు ఎక్కడ నుంచి వచ్చారు, ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే వెళ్లిపోండి ఎక్కువ తక్కువ చేస్తే మీ కాళ్లు విరగొడతాను, మీ మీద కేసులు పెడతాను అని దౌర్జన్యంగా మాట్లాడి వెళ్లిపోవడం జరిగింది.. ఉపాధి కోసం వచ్చిన కూలీలు అందరు కలిసి బూతులు తిట్టిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి మీద స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసు అధికారులు 2 ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో గొడవ సద్దుమణిగింది.

# దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది



దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్టాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# దండి మార్చ్‌కు 95 ఏళ్లు

**• స్వాతంత్రోద్యమంలో కీలక పోరాటం**

**గాంధీనగర్,మార్చి12:** సరిగ్గా 95 ఏళ్ల క్రితం, ఇదే రోజు అంటే, 1930, మార్చి 12వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి 390 కిలోమీటర్ల దూరంలోని దండికి యాత్రను ప్రారంభించారు. భారత్‌లో విస్తారంగా దొరికే ఉప్పుపై కూడా బ్రిటిష్ పాలకులు పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీజీ ఈ దండియాత్రను ప్రారంభించారు...గాంధీజీ వేషభాషలు చాలా మామూలుగా కనబడతాయి. ఇంగ్లండు చదువు గానీ, దక్షిణాఫ్రికా అనుభవం గానీ ఆయనకు ఉన్నట్టు మాటలు, దుస్తుల ద్వారా అంచనా వేయలేం. ఈ దండి సత్యాగ్రహం భావనలో రెండు అంశాలు మనం గమనించవచ్చు. ఒకటి ఉప్పు, రెండవది నడక. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఉప్పు అని గాంధీజీ దండి సత్యాగ్రహం గురించి వివరిస్తూ పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ వారు భారతీయుల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఉప్పు పన్ను 8.2 శాతం ఆక్రమించేది. నిజానికి సుదీర్ఘమైన సముద్రతీరంగల ఈ దేశంలో ఉప్పు వద్దన్నా లభిస్తుంది. మనకు సూర్యరశ్మి కూడా కొరత కాదు. అయితే బ్రిటీష్ వాళ్ళు తమకనుకూలం గా ఉప్పు తయారీని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ ఉప్పు పన్ను ధనికుల కన్నా పేదవారినే ఎక్కువ బాధించేది. ఈ ఉద్యమంతోనే భారతదేశానికి స్వాతంత్యం÷–ర ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది...అది అలా ఉంచి..దండి మార్చ్కు ముందు.. ఆ తరువాత గాంధీ ఫోటోల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అదే ఊతకర్ర. గాంధీ 1930లో దండి మార్చ్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు చేతిలో ఊతకర్ర చేరింది. 1930, మార్చి 12న తన 60 ఏళ్ల వయసులో మహాత్మా గాంధీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం నుండి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి చారిత్రాత్మక యాత్రకు బయలుదేరారు. అప్పుడు గాంధీ సహచరుడు, స్నేహితుడు కాకా కలేల్కర్ మహాత్మునికి ఊతమిచ్చేందుకు ఒక కర్ర అవసరమని భావించారు. గాంధీ సాగించే అంత సుదీర్ఘ నడకలో ఆ కర్ర ఉపయోగకరంగా ఉండవచ్చనుకున్నారు. ఈ ఊతకర్రను తీసుకుని గాంధీ 24 రోజుల పాటు ప్రతిరోజూ పది మైళ్లు నడిచేవారు. ఈ నేపథ్యంలోనే ఆ ఊతకర్రకు అంత ప్రాధాన్యత ఏర్పడింది. కాగా గాంధీ తన జీవితంలో అనేక ఊతకర్రలను ఉపయోగించారు ఈ ప్రత్యేకమైన వెదురు కర్ణాటక తీర ప్రాంతంలోని మల్నాడులో మాత్రమే పెరుగుతుంది.

# పర్యావరణంపై ప్రజాచైతన్యం



ప్రజలలో పర్యావరణం పట్ల పెరుగుతున్న స్పృహను ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ప్రతిబింబిస్తున్నాయి. అధికారం లో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారని పోల్‌స్టర్లు ప్రజలను అడిగినప్పుడు ఢిల్లీ గుండా వెళ్ళే 22 కి.మీ. పొడవునా యమునా నదిలో కాలుష్యం ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. ఆ తర్వాత విష పూరిత వాయు కాలుష్యం, ఢిల్లీలో పేరుకుపోయిన చెత్తలను ప్రధాన సమస్యలుగా ప్రజలు ప్రస్తావించారు. ఇప్పటివరకు, పర్యావరణ సమస్యలు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో మాత్రమే కనిపిస్తూ వచ్చాయి. కానీ బహుశా దేశంలో మొదటి సారిగా ఢిల్లీ ఎన్నికల్లో ఆయా సమస్యలపై ప్రజలు గళం విప్పారు. ఈ ప్రజా చైతన్యం దేశ పర్యావరణ వ్యవస్థలో తగు మార్పుకు దారి తీస్తుందని ఆశిద్దాం. అయితే, మన ప్రభుత్వాలు, రాజకీయ నేతలు పర్యావరణ సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పలేం. అయినా ఈ సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రతరం ఎందుకు అవుతున్నాయో గమనించని పక్షంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం ఉండదు. ఉదాహరణకు ఢిల్లీ యమునా కాలుష్యాన్ని తీసుకోండి. ఇప్పుడు ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన గురించి దృష్టి సారిస్తున్న సమయంలో ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యమునా నదిని శుభ్రపరచడం గురించి తీవ్రంగా ఆలోచించలేదని చెప్పలేం. మురుగునీటి కాలువగా మారిన నదిని శుభ్రం చేయాలనే ఉద్దేశం అన్ని ప్రభుత్వాలు వ్యక్తం చేశాయి. పైగా, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చు చేశాయి. అధికారిక అంచనా ప్రకారం, 2017 నుండి 2021 మధ్య నాలుగు సంవత్సరాలలో రూ. 6,500 కోట్లు ఖర్చు చేశారు. ఇది చాలా పెద్ద మొత్తం. కాబట్టి, పర్యావరణం ప్రభుత్వ నిబద్ధత లేదా నిధుల గురించిన సమస్య కాదని గ్రహించాలి. పైగా, నదిని శుభ్రం చేయడానికి ఒక ప్రణాళిక ఉంది. ఇది ఢిల్లీ గురించి కాబట్టి, సుప్రీం కోర్టు నుండి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వరకు దాదాపు ప్రతి కోర్టులో ఈ కార్యాచరణ ప్రణాళికను సమీక్షించడానికి క్రియాశీల కేసులు ఉన్నా యి. ప్రతి నెలా, రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను శ్రద్ధగా తయారు చేసి కోర్టులలో దాఖలు చేస్తున్నది. కాబట్టి కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత ప్రభుత్వం ఏమీ చేయలేదని లేదా ఎవరూ పట్టించుకోలేదని భావించకూడదు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రదర్శించిన వాక్చాతుర్యం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన, కీలకమైన పరిగణించదగిన చర్యలకు పనికిరాదని గ్రహించాలి. నిధులు, ఆసక్తి, కార్యాచరణ ప్రణాళిక ఉన్నప్పటికీ, నది స్థితిలో స్పష్టంగా ఎందుకు మార్పు రావడం లేదో గ్రహించాలి. ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ దాఖలు చేసిన నెలవారీ నివేదికల ప్రకారం, చాలా నెలల్లో, నది నీటి నాణ్యత, పల్లా వద్ద నగరంలోకి ప్రవేశించేటప్పుడు లేదా వజీరాబాద్ వద్ద నీటిని తీసుకునే ప్రదేశం నుండి చాలా బాగుంటుంది. కానీ ఢిల్లీ గుండా దాని 22 కి.మీ ప్రయాణంలో కొన్ని కిలోమీటర్లలోనే అది చనిపోతుంది. వాస్తవం ఏమిటంటే, అది ప్రభావవంతంగా ఉండేలా కార్యాచరణ ప్రణాళికను తిరిగి రూపొందించాల్సిన అవసరం ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) డైరెక్టర్ జనరల్ సునీతా నరైన్ ఇటీవల పర్యావరణం, అభివృద్ధి అంశాలపై రాసే భారతదేశానికి చెందిన జర్నలిస్టుల వార్షిక సమావేశం అనిల్ అగర్వాల్ డైలాగ్ 2025లో మాట్లాడుతూ, మన దేశంలో పర్యావరణ నిర్వహణ ఖరీదైనది, సమ్మిళితం కానిదని విచారం వ్యక్తం చేశారు.

# సన్నాల సాగుపై రైతుల ఆసక్తి

**• ధాన్యం ధరల పెరుగుదలతో మారుతున్న రైతు**





**నిజామాబాద్,మార్చి12:** జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. సన్నరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడంతో ఇప్పుడు రైతులు వాటిని పండిస్తున్నారు. ప్రజలు కూడా ఇప్పుడు సన్నరకాలకు అలవాటు పడ్డారు. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడ నున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బళ్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుం టున్నారు. వరి కోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్‌ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఛలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేసిన

## యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు

**-కేసముద్రం :**విద్యా కార్పొరేటీకరణను ప్రోత్సహించే నూతన విద్యా విధానానికి వ్యతిరేకింగా ఉద్యమిద్దాంమార్చి 27న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో యుఎస్ఎఫ్ఐ వీరబాబు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్నటువంటి విద్యను కేంద్రీకరణ దిశగా తీసుకువెళుతూ దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇది రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమే అని, రాజ్యాంగ హక్కులను హరించే దిశగా యూనివర్సిటీలను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడమేనని ఆగ్రహించారు. 1956న పార్లమెంట్ యూజీసీని ఏర్పాటు చేసినప్పుడు విశ్వవిద్యాలయాలలో యూనివర్సిటీల ప్రమాణాలను నిర్ధారించడానికి అదేవిధంగా యూనివర్సిటీల సమన్వయానికి నిధులు, పరిశోధనా ప్రమాణాలు నిర్ధారించడానికి మెరుగుపరచడానికి ఏర్పాటుచేసిన యూజీసీ కృషి చేయాలని చట్టం స్పష్టం చేస్తుంది. కానీ నేడు వైస్ ఛాన్సర్ నియామకంలో అర్హతలు సవరిస్తూ కొత్త ప్రతిపాదన తెచ్చే అధికారం యూజీసీకి లేదని యుజిసి తెచ్చిన చట్టరీత్య చెల్లుబాటు అయ్యే అధికారం లేదని, కానీ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ముసాయిదాను విద్యార్థి లోకం తిప్పికొట్టాలని ఇది ప్రైవేటు యూని వర్సిటీల ప్రోత్సాహకానికి బ్యూరోక్రాట్లు, పరిశ్రమలకు సంబం ధించిన వారిని విసిలుగా నియమించే విధంగా నిబంధనలను సడదింపు చేయటం దుర్మార్గమని ఇది యూనివర్సిటీ విద్యా ప్రమాణాలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుందని, ఉన్నత విద్యను కేంద్రం గుప్పెట్లో పెట్టుకొని కేంద్రీకృతం చేసి వ్యాపారమయం చేసే ఎత్తుగడను తిప్పి కొట్టాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవాలని, వ్యవస్థ పట్ల, దేశ అభివృద్ధి పట్ల విద్యార్థులు దీన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు పోరాటాలకు సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు, అనంతరం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ గా మార్చి 27 న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు వంశి అరుణ్ మహేష్ సంజీవ స్వాతి శ్రావణి లాస్య తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**సిద్దిపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భముగా పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు జిల్లాలో ఉన్న మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రతిరోజు మహిళా దినోత్సవ జరుపుకునే రోజు రావాలని ఆకాంక్షించారు. మహిళల సమానత్వం ఇంటినుండే ప్రారంభం కావాలి అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి, ఎలాంటి చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలి. మహిళా సాధికారతకు చదువు చాలా ముఖ్యం విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలి తల్లిదండ్రులు ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలి సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. పురుషులతో పాటు మహిళలను సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాలలో మహిళ భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదివే మహిళల సాధికారతకు ప్రధాన ఆధారం అమ్మాయిలు చదువుకుంటే ఆ కుటుంబానికి వెలుగునిస్తుంది. తల్లిదండ్రులు మగ పిల్లలకు ఇచ్చే స్వేచ్ఛను ఆడపిల్లలు ఇస్తూ మంచి విద్యను అందించాలి. మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా పెంచాలని సూచించారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు క్రమశిక్షణ నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులపై గురువులపై ఉందన్నారు. ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి. మహిళలు ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులు వెన్నంటి ప్రోత్సహించాలి. మహిళా సాధికారిక ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ఉద్యోగ అవకాశాలు విద్య ఆరోగ్యం వంటి అంశాలలో మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మహిళా సాధికారిక కోసం సమాజం ప్రభుత్వం కలసి ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందన్నారు. మహిళలు స్త్రీలు ఏం చేయాలి ఏ స్థాయికి చేరుకోవాలి ఏం కావాలి అన్నదానిపై క్లారిటీ ఉంటే లక్ష్యాన్ని సాధించడం సులభమవుతుంది. మహిళలు కుటుంబాన్ని ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. మహిళలు ఆడపిల్లలు జీవితంలో ఎదగాలంటే ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం మహిళలు అనుకుంటే సాధించినది ఏదీ లేదని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు కూడా ఈ రెండింటినీ సమానంగా పెనవేసుకుని ముందుకు వెళుతున్న మహిళలు అభినందనీయమని కొనియాడారు. మాహిళలు సామజిక,అర్థిక, రాజకీయ, రంగాల్లో మరియు ఇతర రంగాలలో కూడా తమదైన ముద్ర వేస్తున్నారు మాహిళలు నిర్బయంగా వుండాలి. నిస్సంకోచంగా మాట్లాడాలి,సాహసోపేతంగా, జీవించాలి,మాహిళలపై సమాజం మరుతున్నపుడు మగవారి మైండ్ సెట్ కుడా మారాలి, మాహిళలు ఈ రోజులలో తాము ఎందులోనూ మగవారికన్నా తక్కువ కాదన్నా విషయాన్ని నిరుపించుకుంటున్నారని తెలిపారు. సమాన అవకాశాలు, స్వేఛ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలి, మహిళలు వంటింటికీ పరిమితము అనేది అనాటి పద్దతి, కానీ మహిళల్లో అపారమైన శక్తి సంపద ఉంది అశక్తిని సమాజం ముందు అవిష్కరించాల్సిన భాధ్యత మహిళల పైనే ఉంటుంది ఇందుకు కుటుంబంతో పాటు సమాజం సహకరించాలని,మహిళలు అన్ని రంగాల్లో మేము తక్కువ కాదు అన్న బావన మహిళల్లో నాటుకొవాలి, ప్రతి మహిళా చదువుకొవాలి అప్పుడే మహిళా సాధికారత వస్తుంది, ఇప్పటికే మహిళలు వ్యాపారం, రాజకీయల్లో రాణిస్తున్నారు, అమ్మయిల మహిళల రక్షణ కొసం అనేక చట్టాలు ఉన్నాయని తెలిపినారు, ఎక్కడైతే స్ర్తీలు గౌరవించ బడుతారో అక్కడ సకల దేవతలు సంచరిస్తారు అ ప్రాంతం సుఖ సంతోషాలు అష్టశ్వర్యాలతో తులతూగుతుంది అని పురాణాలు చెబుతున్నాయి,నేడు వివిధ రంగాల్లో రాణించి. పురుషుల ధీటుగా నిలుస్తున్నారు విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపారం ఇలా వివిధ రంగాల్లో రాణిస్తు తమదైన ముద్ర వేసుకుంటూన్నారు,సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో కమీషనర్ గారు మహిళల, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా షీటీమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మహిళకు రక్షణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలపై ఎలాంటి అఘాయిత్యం గాని మరియు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే నేరుగా పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి పోలీసుల సహకారం పొందాలని సూచించారు. మహిళల రక్షణకు డిపార్ట్మెంట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ గురించి షీటీమ్ పోలీస్ కళాబృందం భరోసా సెంటర్ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందన్నారు. 24 గంటల్లో కనీసం 24 నిమిషాలు మనం ఏమి చేస్తున్నామని,మనకోసం మన కుటుంబం కోసం కేటాయించుకోవాలని సూచించారు. మరియు ఉద్యోగ బాధ్యతల తో పాటు సంసార బాధ్యతలు మరువద్దని తెలిపారు. నేటి సమాజంలో మహిళల పట్ల గౌరవం భక్తి భావన పెనవేసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ఎన్నో బాధ్యతలను మోస్తూ సమాజానికి కుటుంబానికి మార్గదర్శకంగా మహిళలు నిలుస్తున్నారని తెలిపారు. ఆడిన ఆటలలో గెలుపొందిన మహిళా సిబ్బందిని అభినందించి శాలువా,మెమొంటోతో ఘనంగా సన్మానించారుపోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల పాటల ద్వారా నాటకం ద్వారా మహిళల ఔన్నత్యాన్ని గురించి మరియు సమాజంలో తల్లి యొక్క పాత్ర గురించి కళ్ళకు కట్టినట్లు చూపించి అందరిని అబ్బురపరిచారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, ఏఓ యాదమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మహిళా ఏఎస్ఐలు, రుక్కమ్మ, సువర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు స్వాతి, భాగ్య, కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది, సిపిఓ కార్యాలయ సిబ్బంది, భరోసా సెంటర్, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# సామాజిక సేవలో ఇఫ్తార్ విందు ఓ భాగం







**బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ షాద్ నగర్ చౌరస్తా మజీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వై. రవీందర్ యాదవ్ బీఆర్ఎస్ నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల హర్షం హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు**

**షాద్ నగర్ మార్చ్12:**ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకొని, మతాల కతీతంగా ఇఫ్తార్ విందు లను ఏర్పాటు చేయడం సామాజిక సేవలు ఒక భాగమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. బుధవారం షాద్ నగర్ చౌరస్తా లోని మజీద్ వద్ద చిల్కమర్రి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడా రు. తెలంగాణ సంస్కృతి అంటేనే మత సామరస్యాలకు ప్రతిక అని, ముస్లిం సోదరులు రం జాన్ మాసాన్ని పురస్కరిం చుకొ ని ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందు లను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అల్లా దయవల్ల అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ముఖ్యంగా రైతులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,మాజీ సర్పంచులు మోబిన్ ఘోరీ,అశోక్, మచ్చేందర్,రంగయ్య గౌడ్,చందు నాయక్, చంద్రశేఖర్, రంగయ్య,సాయి యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ, వెంకట్రాంరెడ్డి, జూపల్లి శంకర్,నాయకులు వీరేశం గుప్తా,నక్కల వెంకటేష్ గౌడ్, రఘు పతి రెడ్డి, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), బిలాల్, పర్వేజ్, అజహర్, సాధక్, చిలకమర్రి ఆనంద్, మహబూబ్, రహమత్ అలీ, అబ్బాస్, మినాజ్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రచారం



**:-తొర్రూరు:**తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అధ్యాపక బృందం బుధ వారం ప్రచారం నిర్వహించారు. స్థానిక ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఎన్ఈటి, ఎస్ఈటి మరియు పీహెచ్డీతో అర్హత అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, టీఎస్ కెసి ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు, కంప్యూటర్ శిక్షణ, అర్హత ఉన్న విద్యార్థులందరికీ స్కాలర్షిప్‌లు, డిజిటల్ తరగతి గదులు, హాస్టల్ సౌకర్యం,ఎన్ఎస్ఎస్ ద్వారా ఉత్తమ వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, విశాలమైన ఆట స్థలం,నైపుణ్యాల గుర్తింపు,విశ్వవిద్యాలయం స్థాయిలో వచ్చిన గుర్తింపు తదితరాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవీంద్రా రెడ్డి, సునీల్, వాల్య లూనావత్, శ్రీనివాస్, సోము సుజాత, విజయ్, కిరణ్మయి, వెంకన్న పాల్గొన్నారు.

# మద్దూరు మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన భాజాపా నాయకులు





**మద్దూరు, (మార్చి 12):** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపల్ నూతన కమిషన ర్ గా చరిమిల శ్రీకాంత్ బుధవారం బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా మద్దూరు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శాలువతో సన్మానించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ మద్దూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కమిషనర్ సహకరించాలని కోరారు. సన్మానించిన వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భవానిశంకర్, ప్రధాన కార్యదర్శి తలారి సాయిలు, ఉప అధ్యక్షులు డీకే భరత్, శక్తి కేంద్రం ఇంచార్జ్, కోశాధికారి రాఘవేంద్ర చారి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, ఆర్ భరత్, కాశీనాథ్, సి హరీష్, శేఖర్,గోవింద్ రాజ్, బాలకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వర్గీయ నెమురుగొమ్ముల సుధాకర్ రావు ప్రధమ వర్ధంతి

**భారీ ఎత్తున మహా అన్నదాన, ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టిన సుధాకర్ రావు అభిమాన సంఘాలు**

**తొర్రూర్ :**తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు గ్రహీత స్వర్గీయ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి ని పురస్కరించుకొని గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సుధాకర్ రావు అభిమాన సంఘాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ఈ సందర్భంగా అభిమాన సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన కూడా వారు మానవసేవయే మాధవసేవగా భావించి వైద్య వృత్తిలో సుదీర్ఘ కాలం పనిచేసి విలువలు కలిగిన గొప్ప వ్యక్తిగా సమాజంలో పేరు ప్రతిష్టలు గడించి ఎన్నో అవార్డులు ప్రశంసలు పొంది ఎంతోమంది హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న చిరస్మరణీయులు స్వర్గీయ డాక్టర్ ఎన్ సుధాకర్ రావు అని కొనియాడారు. అంతేకాకుండా రాజకీయవాదిగా తను నమ్ముకున్న ప్రజల అభిమానులకు కోసం వైద్య వృత్తినే త్యజించి తన అంతిమ శ్వాస వరకు రాజకీయ నేపథ్యాన్నే ప్రాణంగా భావించి, తండ్రికి తగ్గ తనయులుగా సమాజంలో ఉన్నతమైన విలువలు కలిగిన గొప్ప వ్యక్తిగా చలామణి అయి ఉత్తమ పొలిటీషియన్‌గా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఘనత స్వర్గీయ నెమురుగొమ్ముల సుధాకర్ రావు కె దక్కుతుందని అన్నారు. ఈ వర్ధంతి వేడుకకు పార్టీలక తీతంగా, ప్రాంతాలకతీతంగా సుధాకర్ రావు ఆత్మీయ అభిమానులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన, ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# దండి మార్చ్‌కు 95 ఏళ్లు స్వాతంత్రోద్యమంలో కీలక పోరాటం

**గాంధీనగర్,మార్చి12:** సరిగ్గా 95 ఏళ్ల క్రితం, ఇదే రోజు అంటే, 1930, మార్చి 12వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి 390 కిలోమీటర్ల దూరంలోని దండికి యాత్రను ప్రారంభించారు. భారత్‌లో విస్తారంగా దొరికే ఉప్పుపై కూడా బ్రిటిష్ పాలకులు పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీజీ ఈ దండియాత్రను ప్రారంభించారు...గాంధీజీ వేషభాషలు చాలా మామూలుగా కనబడతాయి. ఇంగ్లండు చదువు గానీ, దక్షిణాఫ్రికా అనుభవం గానీ ఆయనకు ఉన్నట్టు మాటలు, దుస్తుల ద్వారా అంచనా వేయలేం. ఈ దండి సత్యాగ్రహం భావనలో రెండు అంశాలు మనం గమనించవచ్చు. ఒకటి ఉప్పు, రెండవది నడక. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఉప్పు అని గాంధీజీ దండి సత్యాగ్రహం గురించి వివరిస్తూ పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ వారు భారతీయుల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఉప్పు పన్ను 8.2 శాతం ఆక్రమించేది. నిజానికి సుదీర్ఘమైన సముద్రతీరంగల ఈ దేశంలో ఉప్పు వద్దన్నా లభిస్తుంది.

మనకు సూర్యరశ్మి కూడా కొరత కాదు. అయితే బ్రిటీష్ వాళ్ళు తమకనుకూలం గా ఉప్పు తయారీని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ ఉప్పు పన్ను ధనికుల కన్నా పేదవారినే ఎక్కువ బాధించేది. ఈ ఉద్యమంతోనే భారతదేశానికి స్వాతంత్యం÷-ర ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది...అది అలా ఉంచి..దండి మార్చ్ ముందు.. ఆ తరువాత గాంధీ ఫోటోల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అదే ఊతకర్ర. గాంధీ 1930లో దండి మార్చ్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు చేతిలో ఊతకర్ర చేరింది. 1930, మార్చి 12న తన 60 ఏళ్ల వయసులో మహాత్మా గాంధీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం నుండి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి చారిత్రాత్మక యాత్రకు బయలుదేరారు.

# నిస్వార్థ చాంపియన్



ఓపెనింగ్‌కు వెళ్తావా? సరే వెళ్తా! మూడో స్థానంలో బ్యాటర్ల కొరత ఉంది. అక్కడ బ్యాటింగ్ చేస్తావా? మీ ఆజ్ఞ! స్పిన్నర్లను కాచుకుని వికెట్లను కాపాడుకుంటూనే పరుగులు రాబట్టే మిడిలార్డర్‌లో ఆడతావా? చిత్తం! లోయరార్డర్‌లో స్పెషలిస్టు బ్యాటర్ అవసరముంది. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తావా? జట్టు కోసం దేనికైనా సిద్ధం! వికెట్ కీపింగ్ చేస్తావా? తప్పకుండా!.. ఇదీ టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పరిస్థితి. అవును! అతడు టీమ్ మ్యాన్. జట్టు అవసరాల కోసం ఏ స్థానంలో బ్యాటింగ్‌కు రమ్మన్నా, వికెట్ల వెనుక ఉండాలని ఆదేశించినా దేనికైనా సిద్ధమనే రాహుల్ గత రెండేండ్లుగా భారత్ ఆడే భారీ టోర్నీ విజయాలలో కనిపించని హీరో. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్, ఇటీవలే ముగిసిన చాంపియన్స్ ట్రోఫీలోనూ జట్టు కోసం అతడు చేసిన సేవలు వెలకట్టలేనివి.గత పదేండ్ల కాలంలో టీమ్ మేనేజ్‌మెంట్ బహుశా రాహుల్‌పై చేసినన్ని ప్రయోగాలు మరే క్రికెటర్ మీద చేయలేదంటే అతిశయోక్తి కాదేమో! 2014లో మొదలైన అతడి ప్రస్థానంలో టెస్టు, వన్డేలు, టీ20లలో రాహుల్ బ్యాటింగ్ పొజిషన్‌ను జట్టు మేనేజ్‌మెంట్ తమ అవసరాల నిమిత్తం పదేపదే మార్పులు చేస్తూనే ఉంది. వన్డేలలో 2016లో అరంగేట్రం చేసిన రాహుల్.. ఏడాది పాటు ఓపెనర్‌గా ఆడాడు. ఆ తర్వాత అతడిని జట్టు అవసరాల కోసం 2, 3, 4, 6 స్థానాల్లో ఆడించారు. మళ్లీ 2019 నుంచి 2022 దాకా ఒకటి, రెండు స్థానాల్లో బ్యాటింగ్‌కు వచ్చిన రాహుల్‌ను 2023 వన్డే ప్రపంచకప్‌నకు కొద్దిరోజుల ముందు ఐదో స్థానానికి మార్చారు. ఐదో స్థానంలో అతడికి అద్భుతమైన రికార్డు ఉంది. 2019, 2023 వన్డే ప్రపంచకప్‌లో ఫిఫ్త్ పొజిషన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన రాహుల్.. 19 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 58.07 సగటుతో 813 పరుగులు చేశాడు. ఓవరాల్‌గా అతడు 2017-2025 దాకా 31 ఇన్నింగ్స్‌లలో 56.47 సగటుతో 1,299 పరుగులు సాధించాడు.మళ్లీ ఆరో స్థానానికి..ఐదో స్థానంలో ఘనమైన రికార్డు కలిగిన రాహుల్‌పై భారత్ మరో ప్రయోగం చేసింది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపి రాహుల్‌ను ఆరో స్థానంలో ఆడించింది. వాస్తవానికి 2024లో శ్రీలంకతో వన్డే సిరీస్‌లోనే కోచ్ గంభీర్ ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టినా ఆ తర్వాత టీమ్ఇండియా పెద్దగా వన్డేలు ఆడకపోవడంతో ఇది అంతగా చర్చలోకి రాలేదు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో అక్షర్ మెరవడంతో భారత్.. చాంపియన్స్ ట్రోఫీలోనూ అతడినే ఐదో స్థానంలో కొనసాగించింది. దీంతో రాహుల్.. కిందికి జరగక తప్పలేదు. కానీ ఏ స్థానంలో బరిలోకి దిగినా 'ఎక్కడ ఆడామన్నది కాదన్నయ్యా. మ్యాచ్‌ను గెలిపించామా లేదా అన్నదే ముఖ్యం' అన్నట్టుగా చెలరేగిపోతున్నాడు.తెరచాటు చాంపియన్ చాంపియన్స్ ట్రోఫీలో స్పిన్నర్లు మాయ చేసి ఉండొచ్చు. కోహ్లీ పాకిస్థాన్, ఆస్ట్రేలియాపై మేటి ఇన్నింగ్స్‌లు ఆడి ఉండొచ్చు. ఫైనల్‌లో రోహిత్ ఆదుకుని ఉండొచ్చు. మిడిలార్డర్‌లో శ్రేయాస్ మెరుపులు మెరిపించి ఉండొచ్చు. కానీ టోర్నీ ఆసాంతం ఆఖర్లో ఒత్తిడినంతా తాను తీసుకుని మ్యాచ్‌లను ముగించిన బాధ్యత మాత్రం రాహుల్‌దే. ఈ టోర్నీలో నాలుగు ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్‌కు వచ్చిన రాహుల్ బంగ్లాదేశ్ తో 41 నాటౌట్, న్యూజిలాండ్‌తో 23, సెమీస్‌లో ఆస్ట్రేలియాతో 42 నాటౌట్, ఫైనల్‌లో 34 నాటౌట్‌తో ఫినిషర్ అవతారమెత్తాడు.ముఖ్యంగా బంతి గింగిరాలు తిరిగిన దుబాయ్ పిచ్‌పై తనదైన ఆటతో వికెట్‌ను కాపాడుకుంటూ జట్టును విజయతీరాలకు చేర్చిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. రాహుల్ చేసిన 30-40 పరుగుల విలువ కచ్చితంగా సెంచరీలకు మించినదే. అన్నింటికీ మించి అతడు ఆడిన ఇన్నింగ్స్‌లన్నీ ఛేదనలోనే కావడం మరో విశేషం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో పోరులో రాహుల్ (107 బంతుల్లో 66) ఆటతీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. కానీ రాహుల్ ఆ విమర్శలను సవాల్‌గా తీసుకుని తన ఆట తీరులో మార్పులు చేసుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అది స్పష్టంగా కనిపించింది. ఒత్తిడిలోనూ భారీ షాట్లు ఆడి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టడంలో రాహుల్ సఫలీకృతుడయ్యాడు.

# ఒక్క చాన్స్ ప్లీజ్ అంటున్న చాహల్




టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ భీకరంగా సాధన చేస్తున్నాడు. బంతి చేతపట్టి వరుసగా ఓవర్ల మీద ఓవర్లు వేస్తూ నెట్స్‌లో చెమటలు కక్కుతున్నాడు. అక్కడితో అతడు ఆగిపోలేదు. కాసేపు బ్యాట్ కూడా పట్టి భారీ షాట్లు బాదాడు. తెలివిగా సందుల్లో నుంచి బంతుల్ని పంపి బౌలర్లను రెచ్చగొట్టాడు. ఆ తర్వాత అతడు మాట్లాడుతూ.. ప్లీజ్.. ఒక్క చాన్స్ ఇవ్వమని హెడ్ కోచ్‌ను రిక్వెస్ట్ చేశాడు. మరి.. చాహల్ కోరిక ఏంటి.. దానికి కోచ్ ఒప్పుకుంటాడా.. లేదా.. అనేది ఇప్పుడు చూద్దాం..చాన్స్ ఇస్తే చెలరేగుతా..ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్‌కు త్వరలో తెరలేవనుంది. ఈ నేపథ్యంలో తన నయా టీమ్ పంజాబ్ కింగ్స్‌లో జాయిన్ అయ్యాడు స్పిన్నర్ చాహల్. ఆ టీమ్ ప్రాక్టీస్ సెషన్‌లో అతడు హల్‌చల్ చేశాడు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ కూడా సాధన చేస్తూ కనిపించాడు. ఎప్పటిలాగే జోకులు వేస్తూ ఇతర ఆటగాళ్లను నవ్వుల్లో ముంచెత్తాడు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన చాహల్.. కోచ్ పాంటింగ్ పేరును అందులో ప్రస్తావించాడు. ఓపెనింగ్ స్లాట్ ఖాళీగా ఉంటే చెప్పండి.. ఆ ప్లేస్‌లో వచ్చి దుమ్మురేపుతా అని చాహల్ క్యాప్షన్ పెట్టాడు.సీక్రెట్ వెపన్..చాహల్ బ్యాటింగ్ వీడియోపై సీక్రెట్ వెపన్ అంటూ పంజాబ్ కింగ్స్ కూడా ఫన్నీ క్యాప్షన్ పెట్టింది. ఈ వీడియోలో చాహల్ వేసిన జోకులు హైలైట్ అనే చెప్పాలి. మీ బౌలర్లను బాది పారేస్తా.. దొంగ బౌలర్లు.. అంటూ అతడు చేసిన వ్యాఖ్యలు నవ్వులు తెప్పి స్తున్నాయి. కాగా, చాహల్ రిక్వెస్ట్‌కు పాంటింగ్ ఓకే చెప్పి.. ఓపెనర్‌గా దించితే ఈసారి కూడా పంజాబ్‌కు కప్పు రాదని నెటిజన్స్ ఫన్నీ ట్రోల్స్ చేస్తున్నారు. కాగా, ఐపీఎల్-2025కు ముందు న మెగా ఆక్షన్‌లో రూ.18 కోట్ల కళ్లుచెదిరే ధర చెల్లించి చాహల్‌ను సొంతం చేసుకుందిపంజాబ్ కింగ్స్.

# ధోని కొత్త అవతారం. కప్పు కోసం బ్యాట్‌ను పక్కనపెట్టి





టీమిండియా దిగ్గజం మహేంద్ర సింగ్ ధోని ప్రిపరేషన్ మోడ్‌లో బిజీగా ఉన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నయా సీజన్‌కు దగ్గర పడుతుండటంతో సాధనలో వేగం పెంచుతున్నాడు మాహీ. చెన్నై సూపర్ కింగ్స్ ప్రాక్టీస్ సెషన్‌లో అతడే మెయిన్ హైలైట్‌గా నిలుస్తున్నాడు. ప్యాడ్స్ కట్టుకొని, బ్యాట్ పట్టుకొని గ్రౌండ్‌లోకి దిగితే భారీ షాట్లతో అదరగొడుతున్నాడు ధోని. గ్లౌవ్స్ వేసుకొని కీపింగ్‌లోనూ మెరుపులు మెరిపిస్తున్నాడు. అలాంటోడు కొత్త సీజన్ కోసం నయా అవతారం ఎత్తాడు. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..కుర్ర క్రికెటర్లతో..నెవర్ బిఫోర్ అవతార్‌లో దర్శనమిచ్చాడు ధోని. చెన్నై సూపర్ కింగ్స్ నెట్ సెషన్ నుంచి బయటకొచ్చిన వీడియోల్లో ధోని ప్రాక్టీస్ చేయడమే గాక కోచింగ్ కూడా చేస్తూ కనిపించాడు. కుర్ర క్రికెటర్లకు అటు బౌలింగ్‌తో పాటు ఇటు బ్యాటింగ్‌లోనూ విలువైన సూచనలు ఇస్తూ దర్శనమిచ్చాడు మాహీ. యంగ్ ప్లేయర్స్‌తో చర్చిస్తూ.. వారికి అవసరమైన గైడెన్స్‌ను ధోని ఇవ్వడం వీడియోల్లో చూడొచ్చు ..నెవర్ బిఫోర్ అవతార్‌లో దర్శనమిచ్చాడు ధోని. చెన్నై సూపర్ కింగ్స్ నెట్ సెషన్ నుంచి బయ టకొచ్చిన ఇది చూసిన నెటిజన్స్.. కప్పు కొట్టాలని కసిగా ఉన్న మహేంద్రుడు.. ఇప్పుడు కో చ్‌గా కొత్త అవతారం ఎత్తాడని కామెంట్స్ చే స్తున్నారు. ప్రత్యేకంగా కోచింగ్ స్టాఫ్ ఉన్న ప్పటికీ ధోని గైడెన్స్, ఎక్స్‌పీరియెన్స్ సీఎ స్‌కే విజయాల్లో కీలకపాత్ర పోషిస్తాయని చె బుతున్నారు. కాగా, పించ్ హిట్టర్ రిషబ్ పంత్ సోదరి సాక్షి వివాహ ధోని హాజరయ్యాడు.
అక్క డ సురేష్ రైనాతో కలసి అతడు మాస్ డ్యాన్స్ చేయడం వైరల్ అవుతోంది. ఎగుంతూ, విజి ల్స్ వేస్తూ అతడు చేసిన సందడి మామూలుగా లేదు.

# ముంబైకి తప్పని ఎలిమినేటర్



ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ 3వ సీజన్‌లో టేబుల్ టాపర్‌గా నిలిచి నేరుగా ఫైనల్ ఆడాలన్న ముంబై ఇండియన్స్ ఆశలపై డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నీళ్లు చల్లింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టును 11 పరుగులతో ఓడించిన బెంగళూరు ఈ టోర్నీని గెలుపుతో ముగించింది. మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరుకు కెప్టెన్ స్మృతి మంధాన (37 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), ఎలీస్ పెర్రీ (38 బంతుల్లో 49 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా ఆడటంతో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది.ఛేదనలో ముంబై.. 20 ఓవర్లలో 188/9 వద్దే ఆగిపోయింది. సీవర్ బ్రంట్ (35 బంతుల్లో 69, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) పోరాడింది. ఈ ఓటమితో ముంబై.. ఈనెల 13న గుజరాత్ జెయింట్స్‌తో ఎలిమినేటర్ ఆడనుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన విజేతతో ఈనెల 15న ఢిల్లీ క్యాపిటల్స్ టైటిల్ పోరులో తలపడనుంది.

# సేన్ ముందుకు ప్రణయ్ ఇంటికి



బర్మింగ్‌హామ్: ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో బరిలోకి దిగిన హెచ్ఎస్ ప్రణయ్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా లక్ష్యసేన్ రెండో రౌండ్‌కు అర్హత సాధించాడు. ప్రపంచ 15వ ర్యాంకర్ అయిన లక్ష్యసేన్.. 13-21, 21-17, 21-15తో సులి యాంగ్ (చైనీస్ తైపీ)ను మట్టి కరిపించాడు.రెండో రౌండ్‌లో లక్ష్యసేన్.. ఇండోనేషియా మూడో సీడ్ ఆటగాడు జొనాథన్ క్రిస్టీతో తలపడాల్సి ఉంది. ఇక ప్రణయ్.. 19-21, 16-21తో పోపోవ్ (ఫ్రాన్స్) చేతిలో పరాభవం పాలయ్యాడు. 53 నిమిషాల్లోనే ముగిసిన పోరులో ప్రణయ్ తొలి గేమ్‌లో పోరాడినా రెండో గేమ్‌లో తేలిపోయాడు. మహిళల సింగిల్స్‌లో యువ షట్లర్ మాళవిక బన్సోద్.. 21-13, 10-21, 21-17తో యో జియో మిన్ (సింగపూర్)ను ఓడించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్-ఆద్య వరియత్ జంట కూడా తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది.

# తగ్గిన ధరలకు బ్రేక్.. మళ్లీ పెరిగిన బంగారం, వెండి




దేశంలో బంగారం, వెండి ధరలు ప్రతి రోజు కూడా మారుతుంటాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, దేశీయ డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాలతో వీటి ధరలు మారుతాయి. బంగారం, వెండి డిమాండ్ పెరిగితే, ధరలు కూడా పెరుగుతాయి. అలాగే వీటి సరఫరా తగ్గితే ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ప్రస్తుతం 2025 మార్చి 12న బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి.ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,480కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,190గా ఉంది. ఇదే సమయంలో ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 80,340కి చేరగా, 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 87,360కి చేరుకుంది. వెండి ధర ప్రస్తుతం హైదరాబాద్?లో కేజీకి రూ. 106,900గా ఉంది.

# స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ జియో ఒప్పందం




న్యూఢిల్లీ: రియలన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ సర్వీసెస్ కంపెనీ జియో ఇవాళ కీలక ప్రకటన చేసింది. బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు జియో పేర్కొన్నది. స్టార్‌లింక్‌కు చెందిన బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవల్ని .. భారత కస్టమర్లకు వేగంగా అందివ్వనున్నట్లు తన ప్రకటనలో జియో వెల్లడించింది. స్టార్‌లింక్ సేవల్ని ఇండియాకు అమ్మేందుకు స్పేస్‌ఎక్స్ అంగీకరించిన తర్వాత ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు జియో పేర్కొన్నది.జియో ప్రత్యర్థి సంస్థ భారతి ఎయిర్‌టెల్ కూడా స్టార్‌లింక్‌తో మంగళవారం ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. జియో బ్రాడ్‌బ్యాండ్ వ్యవస్థతో స్టార్‌లింక్ జతకానున్నట్లు తమ ప్రకటనలో జియో వెల్లడించింది. హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవల్ని అందివ్వనున్నట్లు రిలయన్స్ జియో సీఈవో మాథ్యూ ఒమన్ తెలిపారు. జియో సంస్థ తన రిటేల్ ఔట్‌లెట్ల ద్వారా స్టార్‌లింక్ ఎక్విప్మెంట్‌ను అందిచనున్నది. కస్టమర్ సర్వీస్ ఇన్‌స్టలేషన్, యాక్టివేషన్ కూడా జియో చూసుకోనున్నది. జియోఎయిర్‌ఫైబర్, జియోఫైబర్‌కు వేగంగా ఇంటర్నెట్ అందనున్నట్లు స్పేస్‌ఎక్స్ సంస్థ పేర్కొన్నది.టెలికం దిగ్గజాల్లో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ తన కస్టమర్లకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలకోసం ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో జట్టుకట్టింది. దీనిపై ఇరు సంస్థలు అధికారిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీంతో స్టార్‌లింక్స్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల్ని అందించడానికి వీలు పడనున్నది. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ ఎండీ గోపాల్ విఠల్ మాట్లాడుతూ..భారత్‌లో ఎయిర్‌టెల్ కస్టమర్లకు ఇంటర్నెట్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో పనిచేయడం ఓ మైలురాయి వంటిదన్నారు. కస్టమర్లకు శాటలైట్ ఇంటర్నెట్ సేవలు అందించడానికి కట్టుబడివుందనడానికిఈఒప్పందం నిదర్శనమన్నారు.

# ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా సంతకంతో కొత్త రూ.100, 200 నోట్ల జారీ



**ముంబై:** ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.100, 200 కరెన్సీ నోట్లు త్వరలో మార్కెట్లోకి విడుదల కానున్నాయి. కొత్త నోట్ల డిజైన్ ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఉన్న మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ.100, 200 నోట్లను అన్ని విధాలుగా పోలి ఉంటాయని ఆర్‌బీఐ మంగళవారం వెల్లడించింది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.100, 200 కరెన్సీ మార్కెట్లో అందు బాటులో ఉన్న మహాత్మా గాం ధీ నోట్లు త్వరలో మార్కెట్లోకి విడుదల కాను న్నాయిఅ ంతేకాదు, చలామణి అవు తున్న రూ. 100, 200 నోట్లు యధావిధిగా చెల్లుబాటవుతాయని చేసింది.


న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సందీప్‌రెడ్డి షరతుల చిట్టా?



ఫౌజీ, ది రాజాసాబ్ సినిమాల షూటింగుల్లో అగ్రహీరో ప్రభాస్ బిజీగా ఉన్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రభాస్ తాను చేస్తున్న రెండు సినిమాలను ముగించే వరకూ సందీప్‌రెడ్డి సైలెంట్‌గానే ఉంటారట. 'స్పిరిట్' లొకేషన్‌లోకి ప్రభాస్ ఎంట్రీ ఇచ్చాక, ఇక పూర్తిగా తన ఆధీనంలోనే ఉండాలనే షరతుని ప్రభాస్ ముందుంచారట సందీప్‌రెడ్డి వంగా. ఇంకా ప్రభాస్ ముందు ఆయన ఉంచిన షరతులు ఇలా ఉన్నాయి. ' 'స్పిరిట్' పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయకూడదు. ఆ లుక్‌తో బయట కనిపించకూడదు. వారానికి ఒకరోజో, రెండ్రోజులో కాల్షీట్లు ఇస్తే కుదరదు.. బంచ్‌గా కాల్షీట్లు కావాలి. బాడీ డబుల్స్‌పై ఆధారపడి షాట్లు తీయను.. నా లొకేషన్‌లో డూప్ ప్రస్తావన రాకూడదు..' ఇవీ సందీప్‌రెడ్డి కండీషన్లు. హీరో అనేవాడు సందీప్‌రెడ్డి వంగాకి సరండర్ అయితే.. అతను ఎలాంటి అవుట్‌పుట్ ఇస్తాడో.. అర్జున్‌రెడ్డి, యానిమల్ సినిమాలు చెప్పేశాయి. అందుకే ప్రభాస్ కూడా 'సరే' అన్నారట. ప్రస్తుతం ఈ షరతుల చిట్టా ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. 'స్పిరిట్'లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్ దంపతులు ఇందులో విలన్లుగా నటిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది చివర్లోకానీ, 2027 ప్రథమార్ధంలోగానీ 'స్పిరిట్' విడుదలయ్యే అవకాశం ఉంది.

# కాశీ నేపథ్యంలో మహేశ్ సినిమా?



మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న జంగిల్ అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లార్జర్ దేన్ లైఫ్ కథాంశాలతో వెండితెరపై మ్యాజిక్ చేస్తుంటారు రాజమౌళి. ఈ నేపథ్యంలో ఈ సినిమా కథేమిటన్నది అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. అమెజాన్ అడవుల నేపథ్యంలో ట్రెజర్ హంట్ కథాంశమిదని గతంలో వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ కథలో కాశీ నేపథ్యం కీలకంగా ఉంటుందని తెలిసింది. భారతీయ పురాణాలతో సంబంధం కలిగిన అడ్వెంచరస్ జర్నీగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. హనుమంతుడి స్ఫూర్తితో కథానాయకుడి పాత్రను తీర్చిదిద్దారని ప్రచారం జరుగుతున్నది. కాశీ నేపథ్య సన్నివేశాల కోసం హైదరాబాద్‌లో కాశీ పట్టణాన్ని తలపించేలా సెట్స్ నిర్మాణం జరుగుతున్నదని తెలుస్తున్నది. మైథాలజీ, హిస్టరీలతో కూడిన అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రాజమౌళి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ పర్వతపంక్తుల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలోఉంది.

# రెట్టింపు వినోదం పక్కా




'ఈ సినిమా విజయంపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నా. ఈ నెల 30న నా పుట్టినరోజు. సినిమా 28వ తేదీన వస్తున్నది. ఈ సినిమాతో దర్శకుడు వెంకీ నాకు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వబోతున్నారు' అని అన్నారు నితిన్. ఆయన కథానాయకుడిగా వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన తాజా చిత్రం 'రాబిన్‌హుడ్' ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ప్రెస‌మీట్‌ను నిర్వహించారు. నితిన్ మాటా డుతూ.. 'భీష్మ'కంటే డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని, అందరూ పొట్టచెక్కలయ్యేలా నవ్వుకుంటారని, ఎక్కడా అసభ్యత లేకుండా క్లీన్ కామెడీతో ఆకట్టుకుంటుందని చెప్పారు .తప్పకుండా బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టబో తున్నామని దర్శకుడు తెలిపారు. ఇప్పటివరకు విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, చక్కటి వినోదంతో ఉన్నత నిర్మాణ విలువలతో మెప్పిస్తుందని నిర్మాత వై.రవిశంకర్ అన్నారు. సినిమాలో తాను మీరా అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, అందరిని నవ్విస్తానని కథానాయిక శ్రీలీల చెప్పింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

# బాలీవుడ్ హీరోతో శ్రీలీల డేటింగ్



టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల.. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ తో డేటింగ్‌లో ఉందంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కార్తిక్ ఆర్యన్, శ్రీలీల కలిసి ఒక సినిమాలో నటిస్తుండటంతో పాటు ఇటీవల కార్తిక్ కుటుంబంలో జరిగిన ఒక పార్టీలో శ్రీలీల హాజరవ్వడం ఈ అనుమానలకు దారితీసింది. అయితే తాజాగా కార్తిక్ అమ్మగారు చేసిన వ్యాఖ్యలు వలన వీరిద్దరు నిజంగానే డేటింగ్‌లో ఉన్నారా అనే డౌట్స్ బీటౌన్‌లో ప్రచారం జరుగుతుంది. ఇటీవల 'ఐఫా' డిజిటల్ అవార్డ్స్‌వేడుకలో పాల్గోన్న కార్తీక్ ఆర్యన్ అమ్మను నిర్మాత కరణ్ జోహార్ అడుగుతూ.. మీకు ఎలాంటి కోడలు రావాలనుందని అడుగుతాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. ఒక మంచి డాక్టర్ మా ఇంటికి కోడలిగా రావాలని అనుకుంటున్నాను అంటూ ఆమె తెలిపింది. దీంతో ఈ వ్యాఖ్యలు శ్రీలీలను ఉద్దేశించి చేసిందా అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఎందుకంటే శ్రీలీల ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. గుంటూరు కారం షూటింగ్ సమయంలో కూడా సినిమా షూటింగ్‌తో పాటు ఎంబీబీఎస్ ఎగ్జామ్స్‌కి అటెండ్ అయ్యింది ఈ భామ. అయితే శ్రీలీల డాక్టర్ కోర్స్ చదువుతుండడంతో తనను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు కార్తిక్ అమ్మ చేసినట్లు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. కార్తిక్ ఆర్యన్, శ్రీలీల జంటగా ఒక సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. సంగీత నేపథ్యంలో రాబోతున్న సినిమాతోనే శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ సినిమాకు అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తుండగా.. గుల్షన్ కుమార్ %d% టి-సిరీస్ ప్రెజెంటేషన్, ఎ టి-సిరీస్ ఫిల్మ్స్ %d% అనురాగ్ బసు ప్రొడక్షన్ బ్యానర్‌లపై భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంగీత దిగ్గజం ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# ఆమని కీలక పాత్ర పోషించిన నారి ఎలా ఉందంటే




నటీనటులు: ఆమని వికాస్ వశిష్ఠ, కార్తికేయ దేవ్, నిత్య శ్రీ, మౌనిక రెడ్డి, ప్రగతి, కేదార్ శంకర్, ప్రమోదినీ, రాజమండ్రి శ్రీదేవి,ఛత్రపతి శేఖర్, నాగ మహేశ్, సునయన తదితరులు. సాంకేతిక నిపుణులు:కెమెరా: వి రవికుమార్, భీమ్ సాంబమ్యూజిక్ - వినోద్ కుమార్ విన్నువిడిటర్ - మాధవ్ కుమార్ గుల్లపల్లినిర్మాత - శ్రీమతి శశి వంటిపల్లిదర్శకత్వం - సూర్య వంటిపలివిమెన్ ఓరియెంటెడ్ చిత్రాలు తీసే సాహసం చాలా తక్కువమంది మేకర్స్ చేస్తుంటారు. అలాంటి ఓ అరుదైన ప్రయత్నం చేశారు దర్శకుడు సూర్య వంటిపల్లి. ఆమని కీలక పాత్రలో మహిళ సాధికారత, సమస్యలు ఇతివృత్తంలో ఆయన తెరకెక్కించిన చిత్రం 'నారి' శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం. కథ:నగరంలో ఓ అమ్మాయిపై జరిగిన హత్యాచారం కేసు న్యాయవాది శారద (ప్రగతి) టేకప్ చేస్తుంది. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని తపన పడుతుంది. నేరం చేసిన నిందితుల్లో మంత్రి భూపతి (నాగమహేశ్) కొడుకు ఉంటాడు. అయినా లెక్క చేయని లాయర్ శారద బాధితురాలికి న్యాయం చేసేందుకే ముందడుగు వేస్తుంది. ఆమె లైఫ్‌లో కలిసిన ఓ దీర మహిళ భారతి(ఆమని, మౌనిక రెడ్డి) జీవితాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటుంది. ఆ భారతి ఎవరు? ఆమె కథేంటి. చిన్నప్పటి నుంచి కష్టాల మధ్య పెరిగిన భారతి ఎదుర్కొన్న కష్టాలు ఏంటి, వాటిని ఆమె ఎలా అధిగమించింది. మృగాళ్లు మరోసారి ఆడపిల్ల వైపు కన్నెత్తి చూడకుండా భారతి చేసిన త్యాగం ఏంటి ఆమె చూపించిన పరిష్కారం ఏంటి అనేది తెరపై చూడాలి. విశ్లేషణ: ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి జీవితంలో ప్రతి దశలోనూ కష్టాలు కామన్‌గా ఉంటాయి. చిన్నప్పుడు తండ్రి, పెళ్లయ్యాక భర్త, తల్లయ్యార పిల్లలు ఇలా మహిళ ఏదో ఒక రూపంలో జీవిత కాలం కష్టాల కడలిని దాటుకు రావాలి అన్నట్లుగానే సమాజంలో తీరు ఉంది. ఇలాంటి నేపథ్యంలో పుట్టి పెరిగిన అమ్మాయి భారతి కథ ఇది. తన జీవితంలో తండ్రితో మొదలైన ఇబ్బందులు, ఆ తర్వాత ప్రేమించి మోసం చేసిన వ్యక్తి పెట్టిన కష్టాలను దాటుకుని గుండె రాయి చేసుకుని జీవితాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకున్న తీరును దర్శకుడు తెరపై చూపించాడు. ఇందులో స్ఫూర్తిని కలిగించే అంశం ఇది. మహిళలపై అఘాయిత్యాలు అనే అంశంపై ఎన్నో చిత్రాలు వచ్చాయి. అయితే ఇందులో దర్శకుడు చూపించిన పాయింట్. సమస్యకు పరిష్కారం కొత్తగా ఉంటుంది. ఫాస్ట్ కల్చర్‌లో యువత చెడు దారుల్లోకి పోతున్నారన్నది ఇందులో ఆసక్తికరంగా తెరకెక్కించారు. దారి తప్పిన కొడుకుకు తల్లి ఎలాంటి గుణపాఠం నేర్పింది అనేది ఈ చిత్రంలో గొప్పగా చెప్పుకొనే మరో అంశం. క్లైమాక్స్‌లో ఆమె చెప్పిన గుణపాఠం ఏంటనేది రివీల్ చేస్తే ఫీల్ మిస్ అవుతుంది. ఆ సీన్ ఎలాంటి మూరు ?లుకైనా భావోద్వేగానికి లోను చేస్తుంది. నటీనటుల పనితీరు: ఈ చిత్రానికి తెరవెనుక దర్శకుడు హీరో అయితే తెరపై హీరో ఆమని. భారతి పాత్రలో ఇమిడి పోయింది. నటిగా తనకున్న అనుభవాన్ని టీచర్ భారతి పాత్రలో ఆమె చూపించింది. ప్రతి సన్నివేశంలోనూ భావోద్వేగాన్ని పండించింది. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే టీచర్‌గా, గాడి తప్పిన కొడుకును దార్లోకి తీసుకురావాలని ఆశపడే తల్లిగా ఆమని నటన అద్భుతం. భారతి యుక్త వయసు క్యారెక్టర్‌లో నటించిన మౌనిక రెడ్డి, ఆపాత్రకు న్యాయం చేసింది. నిత్య శ్రీ విద్యార్థిని అర్చనగా ఆకట్టుకుంటుంది. వికాస్ వశిష్ట క్యారెక్టర్ రివీల్ చేస్తే సస్పెన్స్ పోతుంది. ఈ పాత్రకు వికాస్ బాడీ లాంగ్వేజ్ బాగా సెట్ అయ్యింది. ప్రగతి, ప్రమోదినీ, ఛత్రపతి శేఖర్, కార్తికేయ దేవ్ తమ పాత్రలకు న్యాయం చేశారు. ఇక టెక్నికల్ విషయానికొస్తే.. సినిమాటోగ్రఫీ బాగుంది. చిన్న బడ్జెట్ చిత్రం అయినా క్వాలిటీ విషయంలో నిర్మాత ఎక్కడా తగ్గలేదు. సెకెండాఫ్‌లో ఎడిటర్ కాస్త కత్తెర వేసుకుంటే బాగుండేది. వినోద్ కుమార్ సంగీతం సినిమాకు ఎసెట్. ఇందులో దర్శకుడు తీసుకున్న పాయింట్, చెప్పిన సందేశం మంచిదే. కొన్నింటిని మాత్రం సోసోగా రాసుకున్నాడు. కథకు తగ్గట్టు స్క్రీన్ ప్లే రాసుకోవడంలో సూర్య వంటిపల్లి విఫలం అయ్యాడనే భావన కలుగుతుంది. ఈ తరహా కాన్సెప్ట్‌తో సినిమా అంటే ప్రతి సీన్ క్యూరియాసిటీ కలిగించేలా ఉండాలి. ఎందుకంటే క్లైమాక్స్‌లో బలమైన పాయింట్ ఉంది కాబట్టి. కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందా లేదా అన్నది పక్కన పెడితే చక్కని సందేశం మాత్రం ఇచ్చాడు దర్శకుడు. ప్రస్తుత సమాజం చూడదగ్గ సినిమా ఇది

# మహేశ్ రాజమౌళి ప్రాజెక్ట్‌పై ఒడిషా ఉప ముఖ్యమంత్రి పోస్ట్




దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఈ సినిమా వస్తుండటంతో పాటు మహేశ్ %-% రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిషాలో శరవేగంగా జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాపై తాజాగా స్పందించింది ఒడిషా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిదా ఈ సినిమా షూటింగ్ ఒడిశాలో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని, ఇది స్థానిక పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రాన్ని సినిమా షూటింగ్‌లకు ఆకర్షణీయ కేంద్రంగా మార్చుతుందని సూచించారు. గతంలో మల్కాన్‌గిరిలో పుష్ప-2 షూటింగ్ జరిగినట్లే.. ఇప్పుడు ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రాబోయే చిత్రం 29 కోసం కోరాపుట్‌లో షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాలో టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్, అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన నటి ప్రియాంక చోప్రా నటిస్తున్నారు. ఇది ఒడిశా పర్యాటక రంగానికి మంచి అవకాశం లాంటింది. ఈ చిత్ర షూటింగ్ వలన ఒడిశా ఫ్యూచర్‌లో సినిమా షూటింగ్‌లతో పాటు టూరిజంలకి ఒక గొప్ప గమ్య స్థానంగా మారుతుంది. మా దగ్గర షూటింగ్స్ చేసేందుకు అన్ని భాషా ఇండస్ట్రీలని స్వాగతి స్తున్నాం. షూటింగ్‌లకు పూర్తి మద్దతు, ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇస్తామంటూ ఒడిషా డిప్యూటీ సీఎం ఎక్స్ వేదికగా రాసుకోచ్చింది.

# ఓటీటీలోకి 'ముఫాసా ది లయన్ కింగ్'




హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు మేకర్స్. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# ప్రేక్షక హృదయాలను కొల్లగొడుతుంది




క' సినిమాతో సూపర్‌హిట్ అందుకున్నారు కిరణ్ అబ్బవరం. ఆయన నటించిన తాజా చిత్రం 'దిల్‌రుబా'. విశ్వకరుణ్ దర్శకత్వంలో రవి, జోజో జోస్, రాకేషరెడ్డి... సారెగమ సంస్థతో కలసి నిర్మించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కిరణ్ మీడియాతో ముచ్చటించారు. "ఇందులో సిద్ధు అనే పాత్రలో కనిపిస్తా. నా పాత్రను విశ్వకరుణ్ చాలా కొత్తగా తీర్చిదిద్దారు. ఇదో న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతుంది. మహిళలను గౌరవించాలనే సందేశం అంతర్లీనంగా ఉంటుంది. దర్శకుడు సినిమాను నడిపించిన తీరు ఆకట్టుకుంటుంది. ఎక్కడా బోర్ కొట్టదు. విజయంపై టీమ్ అంతా నమ్మకంతో ఉంది. మంచి సినిమా చూశామనే సంతృప్తితో ప్రేక్షకులు థియేటర్ నుంచి బయటకు వస్తారు. సినిమాలో సిద్ధు ఏ సందర్భంలోనూ 'సారీ', 'థ్యాంక్స్' చెప్పడు. దానికి కారణం ఏమిటనేది ఆసక్తికరంగా ఉంటుంది. లవ్ ట్రాక్, సంభాషణలు, సంగీతం ఈ సినిమాకు ప్రధానాకర్షణ. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది" అని చెప్పారు.

# తెలుగుతో పాటు ఉర్దూ సినిమాలకి గద్దర్ అవార్డులు : దిల్ రాజు



ఈ ఏడాది నుంచి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను ప్రదానం చేయబోతున్న విషయం తెలిసిందే. ప్రతీ ఏడాది ఉగాది రోజున ఈ పురస్కారాలను అందజేయనుంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డుల విధి విధానాలకు సంబంధించి నేడు దిల్ రాజు ప్రెస్ మీట్ నిర్వహించాడు.ఆయన మాట్లాడుతూ.. ఎర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వబోతున్నట్లు దిల్ రాజు తెలిపాడు. అలాగే తెలుగుతో పాటు ఉర్దూ సినిమాలకు అవార్డులలో ప్రాధాన్యత ఉంటుందని.. 2014 నుంచి 2013 వరకు ఏడాదికో సినిమాకు గద్దర్ అవార్డు ఇస్తామని వెల్లడించాడు. ఏప్రిల్‌లో అంగరంగ వైభవంగా అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడించాడు. గతంలో సింహా అవార్డులకు దరఖాస్తు చేసుకున్నవారికి వారి డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని తెలిపాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861